Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 137 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శుక్రవారం, 5 - 12 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## నావికాదళ దినోత్సవం.. శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ



**ఇంటర్నెట్ డెస్క్:** నావికాదళ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం శుభాకాంక్షలు తెలిపారు. పట్టుదల, ధీరత్వానికి భారత నేవీ పర్యాయపదమని ప్రశంసించారు. 'నేవీ డే సందర్భంగా భారత నావికాదళ సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు. అసమాన ధైర్యసాహసాలు, పట్టుదలకు మన నేవీ పర్యాయపదం. దేశ ప్రయోజనాలకు, తీర ప్రాంతానికి నేవీ రక్షణగా నిలుస్తోంది. ఇటీవల కాలంలో స్వావలంబన, అధునికీకరణపై నేవీ దృష్టి సారించింది' అని మోదీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. నేవీ తీసు కుంటున్న చర్యల కారణంగా దేశ భద్రత మరింత పటిష్ఠమైందని అన్నారు. ఈ సందర్భంగా దీపావళిని తాను ఐఎన్ఎస్ విక్రాంత్ యుద్ధ నౌకపై జరుపుకున్న విషయాన్ని కూడా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. ఆ క్షణాలను ఎన్నటికీ మర్చిపోలేనని అన్నారు. నేవీకి సదా విజయం లభించాలని ఆకాంక్షించారు. ఇక దీపావళి వేడుక సందర్భంగా ఐఎన్ఎస్ విక్రాంత్ వేదికగా మోదీ ప్రసంగిస్తూ సాయుధ దళాలు తన కుటుంబమని అన్నారు. గత 11 ఏళ్లుగా తాను దీపావళిని సాయుధ దళాల మధ్య జరుపుకోవడం ఆనవాయితీగా మారిందని చెప్పారు. ఇదిలా ఉంటే, బుధవారం తిరువనంతపురంలో జరిగిన నావికాదళ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా పాల్గొన్నారు. శంకుముఖం బీచ్‌లో నావికాదళా ధిపతి అడ్మిరల్ దినేశ్ కే త్రిపాఠీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నౌకాదళ పాటవం, పరాక్రమాన్ని చాటిచెప్పే విన్యాసాలను రాష్ట్రపతి వీక్షించారు. ఈ కార్యక్రమంలో కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్, రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మిలిటరీకి చెందిన పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. 1971లో పాక్‌తో యుద్ధ సమయంలో భారత నావికాదళ వీరోచిత పోరాటం భారత్ విజయానికి బాటలు పరిచింది. ఆ ఏడాది డిసెం బర్ 4న ఆపరేషన్ ట్రైడెంట్ పేరిట నావికాదళం కరాచీ పోర్టుపై విరుచుకుపడి దయాదిని కోలుకోలేని దెబ్బకొట్టింది. ఈ ఆపరేషన్ విజయాన్ని పురస్కరించుకుని భారత్ ఏటా ఇదే రోజున నావికాదళ దినోత్సవాన్ని జరుపుకుంటోంది.

## ఫైబర్ నెట్ కేసులో మరో కీలక పరిణామం

**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఫైబర్ నెట్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ ప్రభుత్వంలో సీఐడీ అధికారులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మదుసూధన్ రెడ్డి ఫిర్యాదును వెనక్కు తీసుకున్నారు. అయితే ఈ కేసును మూసి వేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విష యంపై ఏసీబీ కోర్టులో ఫైబర్ నెట్ చైర్మన్‌గా పని చేసిన వైసీపీ నేత గౌతంరెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. తాను అక్రమాలను గుర్తించి విచారణ చేయాలని ఎండీ మధుసూదన్‌కి లేఖ రాసినట్లుగా పిటిషన్‌లో పేర్కొన్నారు గౌతం రెడ్డి. తాను రాసిన లేఖపై కేసు నమోదైందని.. ఈ కేసు క్లోజ్ చేస్తున్నట్లు సమాచారం ఉన్న నేపథ్యంలో ప్రొటెక్షన్ క్లోజర్ పిటిషన్ వేశారు గౌతం రెడ్డి.



కేసు మూసిచేసే ముందు తన వాదనలు వినాలని పిటీషన్‌లో పేర్కొన్నారు గౌతం రెడ్డి. రేపు(శుక్రవారం) ఏసీబీ కోర్టులో ఈ కేసు విచారణకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## 18 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు

**- నేటి ఎస్ఐపీబీ సమావేశంలో రూ.20,444 కోట్ల పెట్టుబడులకు ఆమోదం.. 26 సంస్థలకు రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్.. తద్వారా 56,278 మందికి ఉద్యోగాలు - ఎర్లీబర్డ్ ప్రోత్సాహకాల కింద మరో 6 కంపెనీలకు ఆమోదం.. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపకల్పన - 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం ..తద్వారా ప్రత్యక్షంగా 7,62,148 మందికి ఉద్యోగాలు - సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది .. గత ప్రభుత్వాధినేత అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేరు : మంత్రులు కందుల దుర్గేష్, భరత్**



**అమరావతి, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సీబీఎన్ బ్రాండ్‌తో పెద్ద ఎత్తున ఇన్వెస్టర్లు ముందుకు రాగా 18 నెలల్లోనే 20 లక్షల కోట్ల వరకూ పెట్టుబడులు సాధించగలిగామని మంత్రులు కందుల దుర్గేష్, భరత్ వెల్లడించారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని పబ్లిసిటీ సెల్ విభాగంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఐపీబీలో ఆమోదం పొందిన పెట్టుబడులను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన 13వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో రూ.20,444 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించిందన్నారు. మొత్తం 26 సంస్థలకు రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపామన్నారు. తద్వారా 56,278 మందికి ఉద్యోగాలు దక్కుతాయని స్పష్టం చేశారు. ఇవే కాకుండా ఎర్లీబర్డ్ ప్రోత్సాహకాల కింద మరో ఆరు కంపెనీలకు కూడా ఆమోదం తెలిపామని వెల్లడించారు. ఇటీవల విశాఖ సీఐఐ సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఇవాళ ఆమోదం తెలిపామన్నారు. అదే విధంగా విశాఖ పెట్టుబడుల సదస్సులో కుదుర్చుకున్న ఎంఓయూల పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రివ్యూ చేశారని దీనికోసం ఓ పోర్టల్ ను కూడా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎంఓయూలు సాకారమై ప్రాజెక్టులు గ్రౌండింగ్ చేసేందుకు నేరుగా ముఖ్యమంత్రి, సీఎస్, మంత్రివర్గ ఉపసంఘం, ఆయా శాఖలకు చెందిన మంత్రులు కూడా నిరంతరం పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొనేందుకు వెళ్ళేలోగా వీలైనన్ని ఎంఓయూలు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని సీఎం నిర్దేశించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. మొత్తం కుదుర్చుకున్న ఎంఓయూల్లో 50 శాతం మేర పెట్టుబడులకు ప్రాసెస్ ప్రారంభమైపోయిందని అన్నారు. ఇప్పటి వరకూ పెట్టుబడుల సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో రూ.7.69 లక్షల కోట్ల మేర పెట్టుబడులు, ఆయా కంపెనీలకు సంబంధించిన ప్రాసెస్ కూడా ప్రారంభమైందని తెలిపారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో రూ.1.69 లక్షల కోట్లు, అమరావతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో సుమారు రూ.87 వేల కోట్లు, తిరుపతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో సుమారు.73 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఇప్పటి వరకూ 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామన్నారు. తద్వారా 7,62,148 మందికి ఉద్యోగాలు ప్రత్యక్షంగా లభించనున్నాయన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పిస్తామనే హామీని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఘంటాపథంగా తెలిపారు. ఇప్పటి వరకూ వచ్చిన కంపెనీల్లో ప్రపంచ ఐటీ దిగ్గజం గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, ఆర్సెలార్ మిట్టల్, రేమాండ్స్, రిలయన్స్‌లాంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు సంబంధించి విద్యుత్ ఉత్పత్తి, టూరిజం, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, (మిగతా 2వ పేజీలో)

## విలక్షణంగా రాజధాని భవన నిర్మాణాలు

**- రాజధానిలో గవర్నర్ నివాసం లోక్ భవన్ నిర్మాణానికి అథారిటీ ఆమోదం - రూ.7380 కోట్ల నాబార్డు రుణ స్వీకరణకు అంగీకారం - తెలుగు వైభవంగా నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహం - ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం**



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాజధాని అమరావతిని ఓ క్రియేటివ్ సిటీగా తీర్చిదిద్దనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మించే ప్రతీ భవనం విలక్షణంగా ఉండాలని ఆయన సూచించారు. నిర్మించే ప్రతీ భవనం ప్రస్ఫుటంగా కనిపించే విధంగా, పచ్చదనంతో అలరారేలా నిర్మించాలని పేర్కొన్నారు. రాజధాని నగరంలో భవనాల డిజైన్ల కోసమే గతంలో విస్తృతంగా అధ్యయనం నిర్వహించామని సీఎం స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశమైంది. సీఆర్డీఏ, ఏడీసీ ప్రతిపాదించిన కొన్ని అంశాలకు ఆమోదాన్ని తెలియచేసింది. అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో గవర్నర్ నివాస సముదాయం లోక్ భవన్ నిర్మాణం కోసం చేసిన ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. రూ.169 కోట్ల వ్యయంతో లోక్ భవన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. రూ. 165 కోట్ల వ్యయంతో ఏపీ జ్యూడిషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అలాగే 2024-25 వార్షిక గణాంకాల నివేదికలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనకు నాబార్డు నుంచి రూ. 7,380 కోట్ల రుణాన్ని తీసుకునేందుకు సీఎం అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ అంగీకారాన్ని తెలిపింది. ఇ-3 సీడ్ యాక్సెస్ రహదారిని ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారితో అనుసంధానించేందుకు రూ.532 కోట్లతో టెండర్లను పిలిచేందుకు కూడా అథారిటి ఆమోదాన్ని తెలియచేసింది.

**తెలుగు ప్రజల ప్రాజెక్టుగా ఎన్టీఆర్ విగ్రహం**

రెండో విడత భూసమీకరణకు సంబంధించిన నోటిఫికేషన్, ఎల్పీఎస్ ప్రణాళికలకు ముఖ్యమంత్రి ఆమోదాన్ని తెలిపారు. ప్రస్తుతం రాజధాని పరిధిలో చేపట్టిన నిర్మాణాల్లో 85 పనులు జరుగుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వ భవనాలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అఖిల భారత సర్వీసు అధికారులు, జడ్జిలు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస భవనాలతో పాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా, ఎల్పీఎస్ లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన లాంటి వేర్వేరు పనులు వేగంగా జరుగుతున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యతపై ఎక్కడా రాజీ వద్దని తేల్చి చెప్పారు. నిర్దేశిత గడువు కంటే ముందే భవన నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో బ్యూటిఫికేషన్ పనులు కూడా చేపట్టాలని సీఆర్డీఏను ఆదేశించారు. తెలుగు ఆత్మగౌరవానికి, వైభవానికి ప్రతీకగా నీరుకొండ వద్ద ఎన్టీఆర్ విగ్రహం నిర్మించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ విగ్రహం ఏర్పాటుకు సంబంధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న వేర్వేరు ప్రాజెక్టులను అధ్యయనం చేయాలని అన్నారు. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, అల్లూరి, పొట్టిశ్రీరాములు లాంటి విశిష్ట వ్యక్తుల జీవిత విశేషాలు, రాష్ట్రానికి ఉన్న వనరులు, స్ఫూర్తిదాయక, చారిత్రక కట్టడంగా విగ్రహాన్ని నిర్మించాలన్నారు. తెలుగు ప్రజలందరి భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టాలని సీఎం సూచనలిచ్చారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ కె.విజయానంద్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు హాజరయ్యారు.

## పదవి పోయిన తర్వాత ఏపీలో ఎన్ని రోజులు ఉన్నావ్ జగన్: అనిత



**విజయనగరం, (రాజధాని వార్తలు):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవి పోయిన తర్వాత ఏపీలో జగన్ ఎన్ని రోజులు ఉన్నారో చెప్పాలని అన్నారు. ఆయన తమ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని సవాల్ విసిరారు. గురువారం విజయనగరంలో హోంమంత్రి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు హోంమంత్రి అనిత. జగన్ హయాంలో ప్రజా సమస్యలను పరిష్కరించకుండా గాలికొదిలేశారని మండిపడ్డారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. టిడ్కో ఇళ్లు పేదలకు అందకుండా చేసిన పాపం జగన్‌దని.. లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని తెలిపారు. ఆయుధాలు విడిచిపెట్టి మావోయిస్టులను లొంగిపోవాలని కోరుతున్నామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను అడ్డుకోలేమని...ఆపదలో ఉన్న వారిని సకాలంలో ఆదుకుంటామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే సునీత.. 'తోపు'వి కోతలే తప్ప.. చేతలుండవు : పరిటాల సునీత

**అనంతపురం, (రాజధాని వార్తలు):** తాను తోపునని చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డివి మాటల్లో కోతలు తప్పా... చేతల్లో అభివృద్ధి ఎక్కడా చూపించలేని దద్దమ్మ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్, సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తోపుదుర్తి గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ లేక గత కొన్ని సంవత్సరాలుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఇక్కడ రెండు చెరువులు నిండాయని తెలిపారు. పంటలు సాగు చేయాలంటే విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉండేవని గుర్తు చేశారు. ఈ సమస్యలు అధిగమించేందుకు విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయించామన్నారు. గత ప్రభుత్వంలో ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న ఓ దద్దమ్మ వీటిని పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ప్రకాష్ రెడ్డి ఎక్కడ చూసినా కమీషన్ల కక్కుర్తితో టీడీపీ హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క పనిని ముందుకు సాగనివ్వలేదన్నారు. ఆయన సొంత గ్రామంలో కనీసం విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయించుకోలేని అసమర్థుడు.. ఆ సైకో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అంటూ నిప్పులు చెరిగారు. విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం ఆగిపోయి పూర్తిగా రద్దు చేస్తారన్న క్రమంలో తాను చొరవ తీసుకొని కాంట్రాక్టర్‌తో మాట్లాడి పాత ధరలకే నిర్మాణం చేపట్టామన్నారు. నిర్ణీత కాలంలోనే పూర్తి చేశామని, ప్రారంభోత్సవం కాస్త ఆలస్య



మైందన్నారు. ఈ సబ్ స్టేషన్‌తో తోపుదుర్తి, వేపచెర్ల, పాలచెర్ల గ్రామాల్లోని సుమారు రెండు వేల మంది ప్రజలు, రైతులకు ఉపయోగం ఉంటుందన్నారు. ఎన్నికల ముందు మాత్రమే తాను రాజకీయాల గురించి మాట్లాడతానని, ఇప్పుడు ఓట్లు వేసినా, వేయకపోయినా అందరూ తన వారే అన్నారు. గతంలో ఇక్కడున్న తోపు ఏదో చేస్తారన్న ఉద్దేశంతో గెలిపిస్తే కనీసం సొంత గ్రామానికి రోడ్డు వేయుంచలేకపోయారని ఎద్దేవా చేశారు. ఇళ్ల నిర్మాణాల పేరుతో రూ.80 కోట్లు దోపిడీ చేశారని ఆరోపించారు. సొంత గ్రామానికి రోడ్డు వేసుకోలేక అనంతపురం, తగరకుంట రోడ్డులో వెళ్లే చాలామంది ఐదేళ్లపాటు నరకం చూశారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరులో గతంలో పార్టీని చూశారని.. ఇప్పుడు ఆ పరిస్థితి ఉండకూడదన్నారు. గ్రామంలో మారెమ్మ ఆలయ నిర్మాణంతో పాటు పలు పనుల గురించి తన దృష్టికి తీసుకొచ్చారని... త్వరలోనే చేపడతామని ఎమ్మెల్యే గ్రామస్థులకు హామీ ఇచ్చారు.

# వ్యవసాయంలో ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి

**- సీఎం చంద్రబాబు వ్యవసాయాన్ని పండగ చేశారు - చిన్న, సన్నకారు రైతుల కోసమే యూరియా కార్డుల విధానాన్ని ప్రవేశపెట్టాం - యువత వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలి - ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు రైతులకు ఎంఎస్ఎంఇ ద్వారా ఆర్థిక సహాయం - గంజాయిరహిత కోవూరు స్థాపనలకు ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలి - డిమాండ్ ఆధారిత పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలి - జగదేవిపేట నిర్వహించిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మారిన పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో వ్యవసాయంలో పండగ వాతావరణం నెలకొందని ఆమె పేర్కొన్నారు. బుధవారం ఇందుకూరుపేట మండలం జగదేవిపేటలోని రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఆమె కూటమి ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ విధానాలను రైతులకు వివరించారు. భారీ వర్షాల నేపథ్యం.. గ్రామానికి చేరుకున్న ప్రశాంతమ్మకు కూటమి నాయకులు, రైతులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన ఉద్యాన పంటలు, ఆక్వా సాగును పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడి సాగు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతుల కోసమే యూరియా కార్డుల విధానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని ఆమె రైతులకు సూచించారు. డిమాండ్ ఉన్న పంటలను పండించాలని ఆమె రైతులను కోరారు. ప్రజల అవసరాలను గుర్తించి సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. రైతులకు ఇప్పటికే రెండు విడతలు యూరియా పంపిణి చేశామని త్వరలో మరో విడత పంపిణీ చేస్తామన్నారు. రైతుల సాధక బాధలు ప్రత్యక్షంగా తెలుసుకోవడమే రైతన్నా.. మీకోసం కార్యక్రమ లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతను ఇస్తున్నారని చెప్పారు. బుచ్చిరెడ్డిపాలంలో జాతీయ రహదారి విస్తరణకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఛైర్మన్‌ను కలిశారని, 8 కోట్లతో రహదారి విస్తరణ జరగనుందని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీకి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశారన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఇంకా ఎవరికైన అన్నదాత సుఖీభవ అందకుంటే సచివాలయంలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ప్రస్తుతం చదువుకున్నవారు వ్యవసాయంలో రాణిస్తున్నారని చెప్పారు. సజ్జ, జొన్న, రాగులు వంటి పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. మత్స్యకారుల సేవలో పథకం కింద వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతిని 20 వేలు చేశారన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది విద్యార్థులున్నా.. అందరికీ పథకం అమలు చేశారన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని గంజాయి రహితంగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతిఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే ప్రశాంతమ్మ పిలుపునిచ్చారు. పోలీసులకు ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేశామని, స్కూళ్లు, కాలేజీల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి నియంత్రణలో పౌరులు కూడా భాగస్వాములు కావాలన్నారు. ఇందులో మీడియా ప్రతినిధులు కూడా నిత్యం అప్రమత్తంగా ఉండి.. ఎక్కడ ఏం జరుగుతుందో పరిశీలించాలన్నారు. అందరి సహకారంతోనే గంజాయిని నియంత్రించగలమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ, ఉద్యానవన అధికారులు రఘునాథ రెడ్డి, అనురాధమ్మ, తహసీల్దారు మురళి, ఎంపీడీఓ నాగేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, ఎంఎస్ఎంఇ డైరక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు చెంచుకిషోర్ యాదవ్, పి ఎల్ రావు, మండల టిడిపి ఉపాధ్యక్షులు కూకటి వెంకటేశ్వర్లు రెడ్డి, ఇందుకూరుపేట సహకార సంఘ అధ్యక్షులు గండవరపు అమరనాథ్ రెడ్డి, సాగునీటి సంఘ అధ్యక్షులు దేవిరెడ్డి రవీంద్ర రెడ్డి, స్థానిక నాయకులు కుదురు రామకృష్ణారెడ్డి, బొల్లినేని రావినాయుడు, బొల్లినేని హరినాయుడు, మల్లికార్జున నాయుడులతో పాటు బిజెపి, జనసేన నాయకులు, టిడిపి యూనిట్, క్లస్టర్ బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

# 18 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)


హెల్త్, ఆటోమొబైల్, ఏరో స్పేస్, డిఫెన్స్ తదితర రంగాల్లో పెట్టుబడులు తాము ఆకర్షిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్సే కాదు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తరచూ నిర్దేశించే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే ఏమిటో క్షేత్రస్థాయిలో కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం టూరిజం సెక్టార్‌కు పారిశ్రామిక హోదా కల్పించిందని, భారీ ఎత్తున హోటళ్లు, రిసార్ట్స్‌లు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. ప్రతి రంగంలో ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వల్ల అనతి కాలంలో భారీగా పెట్టుబడులు సాధించామన్నారు. 18 నెలల కాలంలో ఇన్వెస్టర్లలో నమ్మకం కల్గించామని, విశ్వాసం, విశ్వసనీయతతో తాము పని చేస్తూ సరైన రీతిలో సహకారం అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాధినేత తన ఉనికి కోసం నెలకో రెండు నెలలకో ఒక సారి తాడేపల్లి ప్యాలెస్ కు వచ్చి రెండు మూడు గంటలు మీడియా సమావేశం పెట్టి తన అక్కసు అంతా ప్రభుత్వం పై వెళ్లగక్కుతున్నారని ఆగ్రహించారు. మీడియా సమావేశాల్లో ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి కాదు..తన పార్టీ, తన యొక్క ఉనికి చాటుకోవాలి అనే తాపత్రయం కనిపిస్తోందన్నారు. ఒక అబద్ధాన్ని 100 సార్లు చెప్పి నిజం అనిపించాలనే మాజీ సీఎం జగన్ సిద్ధాంతానికి కాలం చెల్లిందని, ప్రజలకు వాస్తవాలు అన్నీ తెలుసు తాము ప్రజలకు జవాబుదారీగా ఉన్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. సంక్షేమ పథకాలు ఇవ్వలేదని, సూపర్ సిక్స్ అమలు కాలేదని గత ప్రభుత్వాధినేత ఎలా చెపుతారని ప్రశ్నించారు. ఆయన దగ్గర సమాచారం లేదని స్పష్టమవుతోందన్నారు. 18 నెలల్లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చి సూపర్ హిట్ కొట్టామన్నారు. తల్లికి వందనం కింద 67 లక్షల మంది విద్యార్థులకు రూ.15 వేలు చొప్పున రూ.10 వేల కోట్లు ఇచ్చామని, దీపం-2 కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 2.85 కోట్ల సిలిండర్లు ఉచితంగా అందించామని, దీనికి రూ. 2,104 కోట్లు ఇప్పటికి ఖర్చు చేశామని గణాంకాలు వివరించారు. స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత బస్సులో నేటి వరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారని, ఉచిత ప్రయాణం ద్వారా రూ.885 కోట్లు లబ్ధి చేకూర్చామని పేర్కొన్నారు. మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశాన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన క్రింద రెండు విడతల్లో కలిపి రూ.6310 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఒక్క పించన్ల ద్వారానే ఇప్పటి రూ.50 వేల కోట్లు పంపిణీ చేశామని అన్నారు. మత్స్యకారుల సేవలో రూ. 259 కోట్లు, 90 వేల చేనేత కుటుంబాలకు రూ. 190 కోట్లతో ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు చేస్తే 24 గంటల్లో డబ్బులు వేస్తున్నామని స్పష్టం చేశారు. ఇవన్నీ చర్చకు కనిపించకుండా కొందరు తప్పుడు ప్రచారాలతో రోజూ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఇప్పుడు ప్రపంచం మొత్తం ఏపీవైపు చూస్తోందన్నారు.గత ప్రభుత్వ తీరుతో ఏపీ బ్రాండ్ బాగా దెబ్బతిందని, ఇప్పుడు సీఎం సీబీఎన్ బ్రాండ్‌తో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం మాదిరిగా సీఐఐని నిర్వహించామని పెట్టుబడిదారుల నుండి అద్భుత స్పందన వస్తోందన్నారు. విశాఖ సీఐఐ సదస్సులో వచ్చిన పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఇండస్ట్రీస్, ఫుడ్ ప్రాసెసింగ్, ఏపీసీఆర్డీయే, ఎంఏయూడి, ఐ అండ్ ఐ శాఖల్లో భారీగా పెట్టుబడులు వచ్చాయని, వచ్చిన ప్రతి పెట్టుబడి గ్రౌండ్ అయ్యేలా పనిచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేసినట్లు మంత్రి భరత్ వెల్లడించారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లలో 1800 కోట్ల ఇన్సెంటివ్స్ ఇచ్చారని, కానీ కూటమి ప్రభుత్వ 18 నెలల హయాంలో 2 వేల కోట్ల ఇన్సెంటివ్స్ ఇచ్చామని గుర్తుచేశారు. మరో మూడు నెలల్లో 2 వేల కోట్ల రూపాయల ఇన్సెంటివ్స్ ఇవ్వబోతున్నామన్నారు. ఎస్క్రోమెకానిజం ద్వారా పెట్టుబడిదారులకు భరోసా అందిస్తున్నామని, ఎస్క్రోమెకానిజంపై దేశవ్యాప్తంగా పాజిటివ్‌గా స్పందన వస్తోందన్నారు. పెట్టుబడులకు ఏపీ అనుకూలమన్న చర్చ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతోందని ఈ సందర్భంగా మంత్రి భరత్ పేర్కొన్నారు. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రాకతో ఏపీ పేరు మారుమ్రోగిందన్నారు. ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌కు రూ. 4,54,180 కోట్ల పెట్టుబడులు వచ్చాయని, 49 ఎంవోయూలు జరిగాయన్నారు. పరిశ్రమల శాఖలో రూ.2,02,263 కోట్ల పెట్టుబడులు, 164 ఎంవోయూలు జరిగాయన్నారు. ఐటీ శాఖలో రూ.1,22,606 కోట్లకు పెట్టుబడులు, 85 కంపెనీలతో ఎంవోయూలు జరిగాయన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌కు రూ.8519 కోట్ల పెట్టుబడులు, 31 ఎంవోయూలు కుదుర్చుకున్నామన్నారు. ఏపీసీఆర్డీఏకు సంబంధించి రూ. 45,589 కోట్ల పెట్టుబడులు, 36 కంపెనీలతో ఎంవోయూలు జరిగాయన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధికి సంబంధించి రూ. 4942 కోట్ల పెట్టుబడులు, 8 మందితో ఎంవోయూలు జరిగాయన్నారు. ఐ అండ్ ఐలో రూ.1,60,000 కోట్ల పెట్టుబడులు, 20 మందితో ఎంవోయూలు, ఏపీఏడీసీఎల్‌లో రూ.12,202 కోట్ల పెట్టుబడులు, 10 మందితో ఎంవోయూలు, విద్యాశాఖలో రూ. 4,369 కోట్లు పెట్టుబడులు, ఇద్దరితో ఎంవోయూలు జరిగాయన్నారు. హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో రూ.4,228 కోట్ల పెట్టుబడులు, ముగ్గురితో ఎంవోయూలు జరిగాయన్నారు. హ్యాండూలూమ్స్ అండ్ టెక్స్ టైల్స్‌లో రూ.4490 కోట్లు, ఏడుగురితో ఎంవోయూలు జరిగాయన్నారు. ఇవన్నీ గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 20 లక్షల కన్నా ఎక్కువే ఉద్యోగాలు కల్పిస్తామని సీఎం చంద్రబాబునాయుడు అన్నట్లు మంత్రి భరత్ పేర్కొన్నారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు కందుల దుర్గేష్, భరత్‌లు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కోనసీమ జిల్లాల్లో చేసిన వ్యాఖ్యలను కొందరు వక్రీకరిస్తున్నారని, ఆయనకు తెలంగాణ పట్ల విపరీతమైన అభిమానం ఉందని తెలిపారు. తెలంగాణను కించపరిచేలా ఆయన ఏనాడూ వ్యాఖ్యలు చేయరని అనేక మంది తెలంగాణ కళాకారులకు తన సినిమాల్లో అవకాశమిచ్చి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై జనసేన పార్టీ సైతం వివరణ ఇచ్చిందని, అయినప్పటికీ ఈ అంశాన్ని కొనసాగించడం వారి విచక్షణకు వదిలేస్తున్నామన్నారు. క్యాజువల్‌గా చెప్పిన మాటలను సీరియస్ గా తీసుకోవద్దని హితవు పలికారు. ఈ అంశం తెలుగు రాష్ట్రాల్లో పరిసమాప్తం అవుతుందని భావిస్తున్నానన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పని చేసిన పేర్ని నాని మాంత్రికుడని, ఈ అంశంపై స్పందించే క్రమంలో వ్యక్తిగతంగా కించపరచడం భావ్యం కాదన్నారు. ఆకాశంపై ఉమ్మి వేస్తే తమపైనే పడుతుందని మరిచిపోవద్దన్నారు.

# గజ వాహనంలో విహరించిన దేవదేవుడు - నేడు దోకిపర్రు మహాక్షేత్రంలో శ్రీనివాస కళ్యాణం









**దోకిపర్రు (గుడ్లవల్లేరు), (రాజధాని వార్తలు):** దోకిపర్రు మహాక్షేత్రంలో వేంచేసి ఉన్న దేవదేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి మంగళవారం నాడు గజ వాహనంపై విహరించారు. దోకిపర్రు మహాక్షేత్రం దశమ బ్రహ్మోత్సవాలు గురువారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. మూడో రోజున ఉదయాన్నే సుప్రభాత, తోమాల సేవ, అర్చన కైంకర్యాల అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి, భూదేవి సహితంగా గజ వాహనంలో దోకిపర్రు గ్రామంలో విహరించి గ్రామస్తులు, భక్తుల నుంచి పూజలు అందుకున్నారు. గజ వాహనం మీద విహరించిన వేంకటేశ్వరుడిని దర్శించుకుని తరిస్తే మోక్షం కలుగుతుందని వేదపండితులు వివరించారు. అంతకు ముందు పాలు, నెయ్యి, తేనే తదితర సుగంధ ద్రవ్యాలతో శ్రీ వేంకటేశ్వరునికి అభిషేకం నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వరుని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని తరించారు. తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.సాయంత్రం దేవదేవుడు దోకిపర్రు గ్రామంలో రథంలో ఊరేగారు. రథోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాలు పంచుకున్నారు. అనంతరం గరుడోత్సవం జరిగింది. మూడో రోజు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీ వీకృష్ణారెడ్డి, సుధారెడ్డి పర్యవేక్షణలో జరిగిన పూజాదికాల్లో నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ, పీ నాగిరెడ్డి, ప్రసన్న, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం దోకిపర్రు మహాక్షేత్రంలో విశేష శ్రీ శ్రీనివాస కళ్యాణం, చూర్ణోత్సవం, వసంతోత్సవం, దోపు ఉత్సవం, ధ్వజ అవరోహణ, చంద్ర ప్రభ వాహన ఉత్సవం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# తుఫాను వేళ విద్యార్థులకు 'వీసీ' భరోసా : "సమస్య ఉంటే నేరుగా నాకే ఫోన్ చేయండి"





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తుఫాను హెచ్చరికలు, ఎడతెరిపి లేని వర్షాల నేపథ్యంలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు విద్యార్థులకు అండగా నిలిచారు. ప్రతికూల వాతావరణంలో విద్యార్థులకు ఎటువంటి లోటు రాకూడదనే దృఢ సంకల్పంతో, బుధవారం ఆయన వర్సిటీలోని మహిళా మరియు బాలుర వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**క్షేత్రస్థాయిలో పరిశీలన:**
ఈ పర్యటనలో భాగంగా వీసీ హాస్టల్ గదులు, వంటగది, డైనింగ్ హాల్‌తో పాటు మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేవలం అధికారులను అడగడమే కాకుండా, స్వయంగా విద్యార్థినీ విద్యార్థులతో ముచ్చటించి.. వర్షాల వల్ల ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు.

**విద్యార్థుల హర్షం:**
వీసీ అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సానుకూలంగా స్పందించారు. వసతి గృహాల్లో సౌకర్యాలు బాగున్నాయని, ముఖ్యంగా వర్షాలు పడుతున్నా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేదని, వేడివేడిగా నాణ్యమైన ఆహారం అందుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు.

# విక్రమ సింహపురి వర్సిటీలో ఉత్సాహంగా 'ఏఐ' శిక్షణ... డిజిటల్ పాఠాలపై మూడో రోజు ప్రత్యేక దృష్టి








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో "AI Integration in Teaching, Learning and Research" అనే అంశంపై జరుగుతున్న ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం బుధవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. అధ్యాపకులు మరియు విద్యార్థులలో సృజనాత్మకతను, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే దిశగా నేటి కార్యక్రమాలు అత్యంత ఆసక్తికరంగా సాగాయి. కృత్రిమ మేధ (ఏఐ) సహకారంతో బోధన మరియు అభ్యాసన ప్రక్రియను ఎలా సులభతరం చేయాలనే అంశంపై నిపుణులు ప్రత్యక్ష శిక్షణ (Hands-on Training) అందించారు. మూడవ రోజు కార్యక్రమ విశేషాలు ఇలా ఉన్నాయి: ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం (Project-Based Learning): విద్యార్థులను కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం చేయకుండా, ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం దిశగా ప్రోత్సహించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతతో రూపొందించిన మైక్రో ప్రాజెక్టులు, డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సెషన్ ద్వారా విద్యార్థులలో టీమ్ వర్క్, సమస్యల పరిష్కార నైపుణ్యం (Problem Solving Skills) మెరుగుపడ్డాయని నిర్వాహకులు తెలిపారు. డిజిటల్ కంటెంట్ రూపకల్పన (Content Creation): ఆధునిక విద్యా విధానంలో కీలకమైన డిజిటల్ పాఠాల తయారీపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వీడియో పాఠాలను తయారు చేయడం, స్క్రీన్ రికార్డింగ్ టూల్స్ వినియోగం, మరియు ఇన్ఫోగ్రాఫిక్స్ ద్వారా క్లిష్టమైన అంశాలను సులభంగా వివరించడం వంటి అంశాలపై అధ్యాపకులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎల్.ఎమ్.ఎస్ (LMS) నిర్మాణంపై శిక్షణ: లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (LMS) నిర్వహణపై సమగ్ర శిక్షణ అందించారు. కొత్త కోర్సులను సృష్టించడం (Course Creation), పాఠ్య సామగ్రిని అప్‌లోడ్ చేయడం, క్విజ్‌లు నిర్వహించడం, మరియు విద్యార్థుల ప్రగతిని ట్రాక్ చేయడం వంటి సాంకేతిక అంశాలను పాల్గొనేవారు ప్రత్యక్షంగా చేసి చూశారు. మైండ్ మ్యాపింగ్ (Mind Mapping): సంక్లిష్టమైన కాన్సెప్ట్‌లను సులభంగా అర్థం చేసుకునేందుకు 'మైండ్ మ్యాపింగ్' దోహదపడుతుందని నిపుణులు వివరించారు. MindMeister, Coggle, Miro, Canva వంటి వెబ్‌సైట్ల ద్వారా లెసన్ ప్లానింగ్ మరియు రీసెర్చ్ ఐడియాలను ఎలా ఆర్గనైజ్ చేసుకోవాలో నేర్పించారు.

డిజిటల్ క్వశ్చన్ బ్యాంక్ తయారీ:

'బ్లూమ్స్ టాక్సోనమీ' (Blooms Taxonomy) ప్రమాణాలకు అనుగుణంగా ప్రశ్నల రూపకల్పనపై "Question Well" సెషన్ జరిగింది. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు (MCQs) మరియు ఇతర ప్రశ్నలను రూపొందించి, ఒక డిజిటల్ క్వశ్చన్ బ్యాంక్‌ను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్. విజయ, IQAC డైరెక్టర్ ఆచార్య అందే ప్రసాద్, డీన్ ఆర్ అండ్ డి ఆచార్య సుజా ఎస్ నాయర్, ఆర్గనైజర్ డాక్టర్ ఎం. ఉస్సేనయ్య, డాక్టర్ చెంచు రెడ్డి, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు మరియు పీజీ విద్యార్థులు పాల్గొని ఆధునిక టూల్స్‌పై పట్టు సాధించారు.

# సుపరిపాలనే ధ్యేయంగా ఈ నెలలో పెద్దఎత్తున ప్రభుత్వ కార్యక్రమాలు



**- అన్నదాతలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా రైతన్నా మీకోసం - ఈనెల 4న జిల్లా వ్యాప్తంగా డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు ప్రారంభం - డిడివో కార్యాలయాలతో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు - ఈనెల 5న జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో మెగా పేటీఎం**

**- జిల్లాల పునర్విభజన అభ్యంతరాలను సీఎం దృష్టికి తీసుకెళ్తాం : రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**


**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమ్మిళతం చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈనెలలో పెద్దఎత్తున ప్రభుత్వ కార్యక్రమాలు చేపడుతున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బుధవారం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పలు ప్రభుత్వ కార్యక్రమాలపై ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈనెల 3వ తేదీ నుంచి రైతన్నా.. మీకోసం, ఈనెల 4న అన్ని నియోజకవర్గాల్లో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ప్రారంభోత్సవం, ఈనెల 5న మెగా పేటీఎం కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, బొల్లినేని గిరినాయుడు, కేవశ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నరసనాయుడు పల్లి గ్రామంలో త్రాగునీటి అవస్థలు

**- 10 రోజులు అయినా పట్టించుకోని పంచాయితీ అధికారులు**







**డక్కిలి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా డక్కిలి మండలం నరసనాయుడు పల్లి గ్రామంలో సుమారుగా 10 రోజులు నుండి వాటర్ ట్యాంక్ నుండి త్రాగునీరు రావడంలేదని ఈ సమస్యపై గ్రామస్తులు అవస్థలు పడుతూ సదరు పంచాయతీ అధికారులకు పలుమార్లు తెలియపరిచిన నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం సరికాదని గ్రామస్తులు వాపోయారు. తుఫాన్ హెచ్చరికలతో గ్రామాల నుండి అత్యవసర సమయంలో మాత్రమే బయట రావాలని సూచనలు తెలియజేస్తున్న మండల అధికారులు మరియు పంచాయతీ అధికారులకు మా గ్రామంలో త్రాగునీరు రావడం లేదని మా గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న పంచాయతీ కార్యాలయం అధికారులకు పలుమార్లు వివరించినా కూడా కనీసం పట్టించుకోకపోవడం సరికాదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

డక్కిలి పంచాయతీకి సెక్రటరీ లేనందు కారణంగా ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న సెక్రటరీకు గ్రామస్తులు పలుమార్లు మా గ్రామంలో వాటర్ ట్యాంక్ నుండి త్రాగునీరు వచ్చి పది రోజులు అవుతుందని మా గ్రామానికి నీరు సదుపాయం కల్పించాలని తెలియజేసినా కూడా మాట దాట వేస్తూ సమాధానాలు ఇవ్వడం గమనార్హం. ఇకనైనా డక్కిలి మండల పంచాయతీ అధికారులు మా గ్రామంపై దృష్టి పెట్టండి.

# నెల్లూరు నగరం పరిధిలో ఎన్‌హెచ్-16పై ఎన్‌టీఆర్ నగర్ వద్ద ఫ్లైఓవర్ మంజూరు చేయండి

**- సానుకూలంగా స్పందించిన చైర్మన్, నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని స్పష్టీకరణ**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరం పరిధిలో జాతీయ రహదారి-16పై ఎన్‌టీఆర్ నగర్ ఫ్లై ఓవర్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత చాలా ఉందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ చైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్‌ను ఢిల్లీలోని ఆయన ఛాంబర్‌లో కలుసుకుని ఫ్లై ఓవర్ అంశాలపై చర్చించారు. శ్రీ వేణుగోపాలస్వామి డిగ్రీ కళాశాల/ఎన్‌టిఆర్ నగర్ సమీపంలో, ఎన్‌హెచ్ - 16 పై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని వివరించారు. నెల్లూరు నగరం నుండి భారీ ట్రాఫిక్‌ను మళ్లించడానికి ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు మొదట బైపాస్ రోడ్డును అభివృద్ధి చేశారని, అయితే, నగరం వేగంగా విస్తరిస్తూ.. ఎన్‌హెచ్-16 యొక్క బైపాస్ రోడ్డు ఇప్పుడు నగరంలోని కొత్తగా అభివృద్ధి చెందుతున్న ఎన్‌టిఆర్ నగర్, చెరుకు తోట, పద్మావతి గ్రీన్ సిటీ, నిర్మల లేఅవుట్, వేప దొరువు ప్రాంతాలు భాగమయ్యాయన్నారు. దీని ఫలితంగా నాలుగు లేన్లుగా ఉన్న ఈ జాతీయ రహదారి-16కు ఇరువైపులా రోజంతా భారీ సంఖ్యలో పాదచారులు మరియు వాహనాల రాకపోకలు జరుగుతున్నాయని చెప్పారు. వాహన రాకపోకలు పెరగడం వల్ల శ్రీ వేణుగోపాల స్వామి డిగ్రీ కళాశాల/ ఎన్టీఆర్ నగర్ సమీపంలో ట్రాఫిక్ వల్ల చాలా ప్రమాదాలకు కారణమవుతోందని, గత కొన్ని సంవత్సరాలుగా, ఈ ప్రదేశంలో అనేక రోడ్డు ప్రమాదాలు సంభవించాయన్నారు. దీని ఫలితంగా అనేక మంది ప్రాణాలు కోల్పోగా..చాలామంది శాశ్వత వైకల్యాలు, తీవ్ర గాయాల పాలయ్యారని వివరించారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, జంక్షన్ వద్ద సురక్షిత ప్రయాణానికి రోడ్ ఓవర్ బ్రిడ్జ్/ ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సంతోష్ కుమార్ యాదవ్...ఎన్టీఆర్ నగర్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణానికి కృషి చేస్తామని, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అంతర్జాతీయ సినిమా ఉత్సవాల్లో తెలుగు సినిమా జెండా ఎగురవేద్దాం

**- ఎఫ్‌డీసీ ఎండీ విశ్వనాథన్ కి మంత్రి కందుల దుర్గేష్ సూచన**

**- సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎఫ్‌డీసీ ఎండీ విశ్వనాథన్**





**అమరావతి, (రాజధాని వార్తలు):** అంతర్జాతీయ సినిమా ఉత్సవాల్లో తెలుగు సినిమా జెండా ఎగురవేద్దామని మంత్రి కందుల దుర్గేష్ ఎఫ్ డీసీ ఎండీ కె.ఎస్. విశ్వనాథన్ కు సూచించారు. గురువారం సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను వెలగపూడి సచివాలయంలో ఎఫ్ డీసీ ఎండీ కే.ఎస్ విశ్వనాథన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవంబర్ 20 నుండి 28 వరకు నిర్వహించిన గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రదర్శించిన రాష్ట్ర శకటానికి వచ్చిన ప్రథమ బహుమతిని మంత్రి దుర్గేష్ కు చూపించారు. ఎఫ్ డీసీ నుండి మొట్టమొదటిసారిగా హార్ట్ బీట్ ఆఫ్ ఇండియన్ సినిమా ఇతివృత్తంతో ప్రత్యేక శకటం 20 మంది డూప్ లైవ్ నటీనటులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చిత్రోత్సవాల్లో కనువిందు చేసిందని వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అనంతరం రాష్ట్ర చలన చిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ(ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలపై చర్చించారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికపై మాట్లాడారు. నంది అవార్డులు, నందినాటకోత్సవాల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఇకపై ప్రతి ఏటా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్ ఎఫ్ డీసీ ఎండీ కె.ఎస్. విశ్వనాథన్ కు సూచించారు. ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కళాకారులకు అందించే కందుకూరి ప్రతిష్టాత్మక, విశిష్ట అవార్డుల అంశం చర్చకు రాగా వచ్చే ఏడాది సంబంధిత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

# సంపాదకీయం

## ఆఖరి అంకంలో సాయుధ పోరాటం

హిడ్మా ఎన్‌కౌంటర్, పెద్ద ఎత్తున మావోయిస్టుల అరెస్టులు, లొంగుబాట్లతో పీపుల్స్‌వార్/ మావోయిస్టు పంథా ముగింపు దశకి వచ్చింది. చరిత్ర పునరావృతమైనట్లయింది. 1968లో విజయవాడలో తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి, కొల్లా వెంకయ్య తదితరుల నాయకత్వంలో వెలసిన ఏపీసీసీఆర్ ద్వారా సాయుధ పోరాట పంథాకు జరిగిన అంకురార్పణ శ్రీకాకుళం, వరంగల్, జగిత్యాల, ఇంద్రవెల్లి మీదుగా దేశమంతా పాకింది. ఈ క్రమంలో సీపీ గ్రూప్, పీపుల్స్‌వార్, లిన్‌పియావో/ రెడ్‌ఫ్లాగ్ (రవూఫ్), పైలా గ్రూప్, జీవీ గ్రూప్, ఫణిబాగ్చి వర్గం, కేఆర్ గ్రూప్, జనశక్తి, చలమన్న గ్రూప్, ఆర్‌వోసీ - అలా చీలికలు పీలికలవుతూ ఝార్ఖండ్ అడవుల్లోని ఎంసీసీతో కలిసిపోయింది. ఒక సమయంలో నేపాల్‌లోని ప్రచండ వర్గం నుంచి శ్రీలంకలోని ఎల్‌టీటీఈ వరకు సంబంధాలు పెట్టుకుని రెడ్ కారిడార్ ఏర్పరిచింది. ఏదో ఒక నాటికి దుర్భేద్య స్థావరాలు అవసరమవుతాయనే కొండపల్లి సీతారామయ్య దూరాలోచన మేరకు వింధ్యారణ్యాల్లోని ఆదివాసీ ప్రాంతాల్లో వైద్యులు, టీచర్ల రూపంలో 1980ల నుంచే బేస్ ఏర్పరచుకున్నారు. ఆ స్థావరాలే ఇప్పటిదాకా ఉద్యమ నాయకత్వాన్ని కాపాడుకుంటూ వచ్చాయి. ఒకానొక సమయంలో అసలీ దావానలాన్ని ఆపగలమా అనే సందేహం పాలకవర్గాల్లో కలిగింది. కానీ ఊహించని స్థాయిలో విరుచుకుపడిన టెక్నాలజీ కారణంగా, ఆత్మరక్షణ వ్యూహాలతో ఉద్యమ విస్తరణ వెనుకబడడంతో సాయుధ పోరాటం చివరికొక అనాథలా ముగియడం సామాజిక విషాదం. భారత దేశంలో సాయుధ పోరాటాలు, మావోయిస్టు పార్టీ పాత్రలపై ఏదో ఒక రోజు సమగ్ర చరిత్ర లిఖితమవుతుంది. ఈ ఉద్యమం మిగిల్చిన నెత్తుటి మరకలు, త్యాగాలు, అరాచకాలు, అన్నివైపులా జరిగిన ప్రాణనష్టం, క్రమేపీ కుంచించుకుపోయిన మేధావి వర్గం పోషించిన పాత్ర, జరిగిన వాగ్వాదాలు, పంథాల మధ్య ఘర్షణలు ఎలాగూ అక్షరాలకెక్కుతాయి. అరవయ్యేళ్ల సాయుధ పోరాట ఆలోచనా స్రవంతిలో, కీలక సమయాల్లో జరిగిన నిర్ణయాల గురించి విపులంగా పరిశోధిస్తే, తప్పొప్పులను తూకం వేసుకోవడమే కాక, రాబోయే తరాల ఆలోచనలకు ఒక దిక్సూచి దొరుకుతుంది. చైనాను మావో నడిపిన రోజుల్లో ముందడుగు (గ్రేట్ లీప్ ఫార్వర్డ్), సాంస్కృతిక విప్లవం పేరిట జరిగిన అరాచక ఆలోచనలు, సాయుధ పోరాటాలని అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలకు ఎగుమతి చెయ్యాలన్న నిర్ణయంలో భాగంగా భారతదేశంలో సాయుధ పోరాటానికి పునాది వేసి, రాళ్లు పేర్చింది అప్పటి 'గ్యాంగ్ ఆఫ్ ఫోర్.' అలా విదేశీ ఉత్తేరకాల మూలాలున్నప్పటికీ, చారు మజుందార్, వెంపటాపు సత్యం, కొండపల్లి సీతారామయ్యలాంటి అతి సాధారణ వ్యక్తులు అన్ని లక్షల మందిని సాయుధ విప్లవం వైపు, అజ్ఞాత జీవితం వైపు, త్యాగాలు, మరణాల వైపు నడిపించగలిగారంటే, అప్పటి ప్రధాన రాజకీయ స్రవంతి, పాలనా యంత్రాంగం, ప్రజల సమస్యలు, ఆలోచనల పట్ల ఎంత గుడ్డితనంతో వ్యవహరించాయో అర్థమవుతుంది. మావో బతికుండగానే నక్సల్బరీ వసంత గర్జన కలకత్తా వీధుల్లో శవమై తేలింది. శ్రీకాకుళ రైతాంగ పోరాటం అనుకోకుండా జరిగిన ఒక ఎన్‌కౌంటర్‌తో నిశ్శబ్దమైపోయింది. చంద్ర పుల్లారెడ్డి మరణానంతరం కూడా పరిమిత హింసతో ఆ గ్రూపు కొనసాగింది. కానీ పోలీసులతో తలపడడానికి, కవ్వింపు చర్యలకు దూరంగా ఉంది. కానీ వీటన్నిటికీ నేపథ్యంలో కొండపల్లి మొదలెట్టిన పీపుల్స్‌వార్ గ్రూప్ మొదటి నుంచీ దూకుడుతనాన్నే ప్రదర్శించింది. మరి గతంలో వచ్చి పోయిన పాలపొంగుల్ని, వాస్తవ విప్లవ పరిస్థితుల్ని సరిగ్గానే అంచనా వేసిందా? 1976లో మావో మరణానంతరం గ్యాంగ్ ఆఫ్ ఫోర్‌ని తరిమికొట్టి, డెంగ్ నాయకత్వంలో చైనా పూర్తిగా సంస్కరణవాదం వైపు మళ్లడాన్ని ఏ మాత్రం సరిగ్గా అర్థం చేసుకుంది? ఎమర్జెన్సీలో జరిగిన అణచివేతకు ప్రతీకారంగా యువ విప్లవకారులు అరాచక హత్యల వైపు మళ్లినప్పుడు మేధావి వర్గం ఏ మేరకు గైడ్ చేసింది? భారత రాజకీయాల్లో భార్గవ కమిషన్ల వాతావరణం శాశ్వతమనుకున్నారా? అతివాద, మితవాద వర్గాల ఘర్షణల్లో ప్రతిసారీ అతివాదులదే పైచేయి అయింది. అతివాదాన్ని సమర్థించే మేధావి వర్గ పరిమాణం కృశించిపోతుండగా, మితవాద మేధావులు క్రమేపీ విత్‌డ్రా అయిపోయారు. 1990 సోవియట్ యూనియన్ పతనం నుంచి నేర్చుకున్నదేమిటి? చరిత్ర గమనాన్ని గుర్తించారా? కొండపల్లిని బహిష్కరించడం, తర్వాత వరుసగా కర్నూలులో కన్నబీరన్, గుంటూరులో బాలగోపాల్ నిష్క్రమణ... సాయుధ పోరాటాన్ని ఏ దుస్సాహసాల వైపు నడిపించాయి? ఒక పక్క ఎన్నికలు బహిష్కరించమని పిలుపులిస్తూ, పోలింగ్ స్టేషన్ల మీద దాడులు చేస్తూ, బ్యాలెట్ బాక్సులు ధ్వంసం చేస్తూ, ఇంకో పక్క 1983, 85 ఎన్నికలలో ఎన్టీఆర్‌ను, 1989లో చెన్నారెడ్డిని, 1994లో మళ్లీ ఎన్టీఆర్‌ను సమర్థించి, 1999, 2004లో తెలుగుదేశానికి బద్ధ వ్యతిరేకంగా పనిచేసి ఏం సాధించారు? వీళ్లతో ఎప్పటికయినా ప్రమాదమే అని అన్ని ప్రధాన పార్టీలకూ సంకేతాలివ్వడం తప్ప! తీరా 2009 నాటికి ఎన్నికలలో ఏ ప్రభావమూ చూపలేని పరిస్థితికి దిగజారిపోయారు. 1995లో ఉత్తర తెలంగాణను విముక్త గెరిల్లా ప్రాంతంగా ప్రకటించుకుని, ప్రత్యేక తెలంగాణకు పిలుపునిచ్చారు. దాన్ని వీవీ, బాలగోపాల్, కోదండరామ్, హరగోపాల్, గద్దర్‌లు విస్తృతంగా ప్రజల్లోకి, విద్యార్థుల్లోకి తీసుకెళ్లారు. కానీ తీరా తెలంగాణ ఏర్పడే నాటికి ఆ ప్రాంతాల్లో సాయుధ పోరాట దళాలే కనుమరుగైపోయి, పొరుగు రాష్ట్రాల్లో తలదాచుకోవాల్సిన పరిస్థితి. మరి ప్రత్యేక తెలంగాణ పోరాటం ఏ దోపిడీ వర్గాల ప్రయోజనం కోసం చేసినట్టు ఇలా చరిత్ర చౌరస్తాలో ఎన్నోసార్లు నిలబడ్డా, సాయుధ పంథాను, వాస్తవ పరిస్థితులను, ప్రపంచ గమనాన్ని, టెక్నాలజీ ప్రభావాన్నీ ఎప్పుడూ సీరియస్‌గా సమీక్షించకుండా, విప్లవబద్ధకాన్ని ప్రదర్శించడం వల్లే, ఈ వారించదగిన ప్రాణనష్టం, పరువు నష్టం జరిగాయేమో అని ఆలోచించాల్సిన సమయమిది.

# ఆత్మకూరు పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు





**ఆత్మకూరు, (రాజధాని వార్తలు):** ఆత్మకూరు మున్సిపాలిటీని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని పలువార్డుల్లో మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పర్యటించారు. పలు కాలనీల్లో స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని, పరిష్కరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. వార్డు కౌన్సిలర్లు, స్థానిక నేతల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీలో జరగాల్సిన అభివృద్ధి చాలా వుందని, ప్రణాళికాబద్ధంగా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

అన్ని వార్డుల్లో డ్రైనేజీ, రహదారుల వ్యవస్థ పటిష్టం కావాల్సి వుందన్నారు. విస్తరించిన ఆత్మకూరు శివారు ప్రాంతాల్లో కనీసం రోడ్లు, డ్రైన్లు కూడా లేవన్నారు. ఆర్థిక వనరు లను సమకూర్చుకుంటూ ఒక్కొక్క టిగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. డ్రైనేజీల నిర్మాణానికి రూ. 2 కోట్లు, సిమెంటు రోడ్ల నిర్మాణానికి రూ.5.10 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు మొదలుపెట్ట నున్నట్లు చెప్పారు. ఇది ఆరంభం మాత్రమేనని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల ఏర్పాటుకు నిరంతరం కృషిచేస్తామన్నారు. మున్సిపల్ కార్యాలయం నుండి సోమశిల రోడ్డు వరకు నాలుగు లైన్ల రహదారి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్న ట్లు చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 7 రహదారుల ఏర్పాటుకు 27 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. అలాగే వీర్లగుడిపాడుకు రహదారి సౌకర్యం కల్పించి సంగం జాతీయ రహదారితో అనుసంధానం చేసేలా బీరాపేరు వాగుపై 25 కోట్లు బ్రిడ్జి నిర్మాణం మంజూరైనట్లు చెప్పారు. త్వరలో ఈ పనులన్నీ కూడా ప్రారంభమవుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. ఆత్మ కూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నివేదికలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పురపాలకశాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకట రమణమ్మ, కమిషనర్ గంగా ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో ఆదర్శ గ్రామాలు తయారీ

### - టీఓటిల శిక్షణలో పిడి శ్రీనివాసరావు పిలుపు






**సామర్లకోట, (రాజధాని వార్తలు):** జిల్లాలో ఉన్న అన్ని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గాను రానున్న ఐదేళ్లలో చేపట్టే ప్రత్యేక కార్యక్రమాలపై ప్రణాళికలను రూపొందిం చేందుకు టివోటిలు విశేష కృషి చేయాలని డిఆర్డిఏ పిడి డి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ది ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీలో భాగంగా సామ ర్లకోట టిటిడిసి శిక్షణ కేంద్రంలో జిల్లా పరిధిలోని ఏపీఎంలు, ఎమ్మెస్ ఓబీలు, సీసీలకు గ్రామాభివృద్ధి ప్రణాళికల తయారీపై "విజన్ బిల్డింగ్" పై టిఓటి శిక్షణ తరగతులను పిడి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. నాలుగు రోజులు పాటు జరిగా శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆదర్శ గ్రామాల తయారీలో భాగంగా ప్రజలందరికీ విద్య అందించాలా చర్యలు చేపట్టడం, ప్రజల ఆరోగ్యం, జీవనోపాదులు, వ్యవసాయం వంటి ఇతర అంశాలపై గ్రామాలు అభివృద్ధిని సాధించే విధంగా ప్రస్తుత శిక్షణ పొందుతున్న టిఓటిలు గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాలకు, మండల సమాఖ్యలకు శిక్షణను ఇవ్వాలని కోరారు. ఎక్కడ ఏ అవ సరం ఉన్నా దానిని పరిష్కరించే దిశగా ఉత్తమమైన తోటి ప్రణాళికలను రూపొందించాలని తెలిపారు.

శిక్షణ తరగతులు నిర్వహిస్తుండగా మొదటి విడతగా సామర్లకోట, జగ్గంపేట, తాళ్ళరేవు, గొల్లప్రోలు, కరప మండలాల టిఓటిలకు శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్ర మంలో ఐబీ డీపీఎం టీ భరత్ అశోక్, ఐ బి ఏపిఎం, ఐదు మండలాల పరిధిలోని టి ఆర్ డి ఏ అకౌంటెంట్లు, సీసీలు, ఏపీఎంలు, ఎమ్మెస్ సీసీలు, లీగల్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీలతో విద్యార్థులలో మేధస్సు, సృజనాత్మకత పెంపొందుతుంది






**అమలాపురం, (రాజధాని వార్తలు):** క్విజ్ పోటీలు జ్ఞానసమపార్జనకు, అన్ని రంగాలపై మేధస్సును పెంపొందించుకునేందుకు, సర్వాంగ అభివృద్ధికి పునాది వేస్తాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ విద్యార్థిని విద్యార్థులకు పిలుపు నిచ్చారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అంబేద్కర్ భవన్‌లో బుధవారం నిర్వహించిన రిలయన్స్ ధీరుభాయి అంబానీ 14వ క్విజ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ధీరుభాయ్ అంబానీ చిత్రపటానికి పూలమాల అలంకరించి పుష్పగుచ్చాలతో నివాళులర్పించారు. క్విజ్ పోటీలు విద్యార్థులలో నిబిడీకృతమైన సృజనాత్మక, ఆలోచనాశక్తిని, వ్యక్తిత్వ వికాసానికి,సామాజిక, మానసిక అభివృద్ధికి ఉపకరిస్తాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం ద్వారా వారికి అనేక ప్రయోజనాలను భవిష్యత్తులో పొందగలుగుతారన్నారు. క్విజ్ పోటీల ద్వారా సమయ పరిమితిలో ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం వల్ల వేగంగా ఆలోచించడం వంటి నైపుణ్యాలు పెంపొందిస్తాయన్నారు. ప్రశ్నల విశ్లేషణ, అభిప్రాయం తెలపడం వల్ల విశ్లేషణాత్మకత, సృజనాత్మకత పెరుగుతుందన్నారు. బృందంగా పాల్గొనడం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, కలిసి మెలిసి పని చేయడం, మిత్రత్వం మెరుగుపడుతుందన్నారు. క్విజ్ పోటీలో పాల్గొనడం, విజయాన్ని అందుకోవడం లేదా ఓడిపోవడం ద్వారా ఎల్లప్పుడూ చురుకుగా ధైర్యంగా ఉండగల సామర్థ్యాలు లభిస్తాయన్నారు. విశ్లేషణాత్మక ఆలోచన తార్కిక నిర్ణయం ప్రశ్నను అర్థం చేసుకుని తక్షణ నిర్ణయానికి రావడంతో ఆత్మవిశ్వాసం మెరుగుపడుతుందన్నారు. జ్ఞాన విస్తరణ జనరల్ నాలెడ్జ్, చరిత్ర వంటి రంగాలలో విశేషమైన అనుభవాన్ని పొందగలుగుతారన్నారు.

రిలయన్స్ సి ఎస్ ఆర్ హెడ్ పి సుబ్రహ్మ ణ్యం మాట్లాడుతూ ధీరుభాయ్ అంబానీ పుట్టిన రోజును పుర స్కరించుకుని గత 14 సంవత్సరాలుగా సిఎస్‌ఆర్ ద్వారా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్విజ్ పోటీలలో 120 పాఠశాలలకు చెందిన 450 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొ న్నారన్నారు. వీరిలో 80 ప్రభుత్వ పాఠశాలలు, 40 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నా రన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి వీరవల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఏ సత్య ప్రసాద్, ఏ అనూష విన్నర్స్‌గా నిలిచారు. ఎస్ ఎం వి ఆర్ ఎం ఉన్నత పాఠశాల పాలగుమ్మికి చెందిన కె ప్రసన్నకుమార్, ఎంవి నాగశ్రీ రన్నర్స్‌గా నిలిచారు. జడ్.పి.హెచ్.ఎస్ వానపల్లి, ఓడలరేవు,ఉబ్లంక,సిరిపల్లి, ఇందుపల్లి పాఠశాలలకు చెందిన విద్యార్థులకు సైకిళ్ళు బహుకరించారు. ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి ఆదిత్య గొల్లగూడెం, విన్నర్స్ గాను నక్షత్ర రావులపాలెం పాఠశాల విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచారు. విజేతలకు ల్యాప్టాప్‌లు, ట్యాబుల, సైకిళ్ళను కలెక్టరేట్ ఏవో కాశీవిశ్వేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ప్రతినిధి నితీష్ కుమార్, క్విజ్ మాస్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు



**తిరుపతి, (రాజధాని వార్తలు):** నగర పాలక సంస్థ అనుమతులు లేకుండా నగరంలో భవన నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. బుధవారం తిరుపతి నగరములో తిరుమల బైపాస్ రోడ్డు నందు మరియు ఎన్.జి.వో. కాలనీనందు నిర్మిస్తున్న అనధికార అదనపు అంతస్థు నిర్మాణాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు పరశీలించామని డిసిపి ఖాన్ తెలిపారు. అక్కడ జరుగుతున్న అదనపు నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో నిర్మాణాలను తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు మూర్తి, మధు, టిపిఓ వంశీ, టిపిబిఓ శరన్ రాజ్, సంతోష్, హరీష్ మరియు ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ ఆగస్టు 31వ తేదీ తరువాత జరుగుతున్న అన్ని భవన నిర్మాణాలపై శాటిలైట్ నిఘా ఉందని తెలిపారు. ఈ మేరకు ఎవరైనా నగర పాలక సంస్థ అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు, అదనపు అంతస్థుల నిర్మాణాలు చేస్తే కూల్చివేస్తామని హెచ్చరించారు. ఎవరైనా అదనపు అంతస్థుల నిర్మాణం చేయాలనుకుంటే నిబంధనల మేరకు టిడిఆర్ బాండ్లను వినియోగించి చేసుకోవచ్చని తెలిపారు.ఆగస్టు 31వ తేదీలోపు ఏవైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగి ఉంటే బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ బిపిఎస్ ద్వారా క్రమబద్ధీకరణ చేసుకోవాలని తెలిపారు. ఈ విషయాలపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలని తెలిపారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే సునీల్ కుమార్



**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు పట్టణంలోని డీ.ఆర్. డబ్ల్యూ కళాశాలలో ఈనెల 6వ తేదీన జరగనున్న మెగా జాబ్ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని షాదీమంజిల్‌లో జాబ్ మేళాకు సంబందించిన గోడ పత్రికలు ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంతోమందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రాగానే నారా లోకేష్ బాబు నిరుద్యోగ యువతకు 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తానని మాట ఇచ్చారని అందులో భాగంగానే ప్రతినెల ఏపీ ఎస్ఎస్డిసి ద్వారా జాబ్ మేళా నిర్వహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. అధికారులకు వచ్చినప్పటి నుండి గూడూరు నియోజకవర్గంలో 8 సార్లు జాబ్ మేళా నిర్వహించి ఉపాధి కల్పించమన్నారు. ఈనెల ఆరవ తేదీ గూడూరు డి ఆర్ డబ్ల్యు కళాశాలలో నిర్వహించనున్న జాబ్ మేళాలో 15 కంపెనీలు పాల్గొంటున్నాయని, నిరుద్యోగు లందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ రహీం, క్రిస్టియన్ మైనారిటీ నియోజకవర్గ నాయకులు ఇజ్రాయిల్, రెడ్ సంస్థ అధ్యక్షులు జానా సుధీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ గ్రూపింగ్ ఆవశ్యకతను తెలుసుకోవాలి

**గూడూరు, (రాజధాని వార్తలు):** ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ వారి వారి బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు, తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అధ్యక్షులు డాక్టర్ (బండి శ్యామ్ సుందర్‌రావు) మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని మినీ గురుకులం (బాలికలు) నందు మయూరి శ్యామ్ యాదవ్, చెన్నూరు ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం సహకారంతో 97 మంది పిల్లలకు బ్లడ్ గ్రూపింగ్ టెస్ట్ (బ్లడ్ గ్రూప్) నిర్వహించి వారి వారి బ్లడ్ గ్రూప్స్ ను తెలియజేయడం జరిగింది. మినీ గురుకులం హెచ్ఎం కె.వి.రజనీకుమారి మాట్లాడుతూ పిల్లలందరికీ బ్లడ్ గ్రూప్ టెస్ట్ చేసి వారి వారి బ్లడ్ గ్రూప్స్‌ను తెలియజేసిన దాత మయూరి శ్యామ్ యాదవ్‌కు కృతజ్ఞ తలని అదేవిధంగా హెల్త్ సూపర్వైజర్ మస్తానయ్య, ల్యాబ్ టెక్నీషి యన్ దినేష్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ నూర్ భాషా, యమ్.ఎల్.హెచ్.పి చాలీసా ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# చరణ్, సుకుమార్ మూవీ.. కొత్త అప్డేట్ ఏంటంటే?



టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్, జీనియస్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో మరో మూవీ రూపొందనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వారిద్దరూ కలిసి కొంతకాలం క్రితం వర్క్ చేసిన రంగస్థలం.. బాక్సాఫీస్ వద్ద భారీ హిట్‌గా నిలిచింది. చరణ్ క్రేజ్‌ను విపరీతంగా పెంచింది. సుకుమార్‌కు కూడా మంచి పేరును తీసుకొచ్చింది. దీంతో ఇప్పుడు రామ్ చరణ్, సుకుమార్ మరో సినిమా చేయనుండడంతో అంతా అప్పుడే భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఎలాంటి జోనర్‌లో తీస్తారోనని మాట్లాడుకుంటున్నారు. పుష్ప–2 తర్వాత చేయనున్న మూవీ కావడంతో.. సుకుమార్ భారీ ఎత్తున సినిమాను రూపొందించనున్నారని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం సుకుమార్.. చరణ్ మూవీ స్క్రిప్ట్ ను పూరి చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చివరి దశకు చేరుకుందని తెలుస్తుండగా.. రీసెంట్‌గా దుబాయ్‌లో సుకుమార్, రామ్ చరణ్ కలిసినట్లు సమాచారం. దుబాయ్‌లో ఇద్దరూ మీట్ అయినట్లు టాక్ వినిపిస్తోంది. సినిమా స్క్రిప్ట్ పై కాస్త క్లియర్‌గా చర్చించుకున్నారని వినికిడి. నిజానికి.. కొన్ని రోజుల క్రితమే సుకుమార్ అండ్ టీమ్ దుబాయ్‌కు వెళ్లిందట. అక్కడ స్క్రిప్ట్‌ను పూర్తి చేయడంలో బిజీగా ఉండగా.. రామ్ చరణ్ ఇటీవల వెళ్లి కలిసినట్లు తెలుస్తోంది. అయితే చర్చలు పూర్తి చేసుకుని హైదరాబాద్ కూడా ఆయన వచ్చేశారని సమాచారం. దీంతో మరికొద్ది రోజుల్లో స్క్రిప్ట్ వర్క్ మొత్తం పూర్తవ్వనుందని టాక్. అయితే చరణ్, సుకుమార్ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై సుకుమార్ కూడా సినిమా నిర్మాణంలో భాగస్వామిగా ఉండనున్నారు. హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్‌ను సంప్రదించినట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి. 2026లో సినిమా షూటింగ్ మొదలు కానుందని ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. ఎందుకంటే ప్రస్తుతం రామ్ చరణ్.. పెద్ది మూవీతో బిజీగా ఉన్నారు. బుచ్చి బాబు సనా దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వచ్చే ఏడాది మార్చిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ మూవీ పనులు అన్నీ కంప్లీట్ అయ్యాక.. చరణ్ సుకుమార్ మూవీ సెట్స్‌లోకి అడుగు పెట్టనున్నారు. మరి చిత్రీకరణ ఎప్పుడు మొదలవుతుందో వేచి చూడాలి.

# తెలంగాణలోనూ పర్మిషన్లు.. ‘అఖండ 2’కి అదిరిపోయే రేట్లు!



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ అనగానే అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో అందరికీ తెలిసిందే. ‘అఖండ 2: తాండవం’ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో ఆ హడావిడి పీక్స్‌కు చేరుకుంది. మరికొన్ని గంటల్లోనే వెండితెరపై అఖండ తాండవం స్టార్ట్ కానుంది. ఏపీలో ప్రభుత్వం టికెట్ రేట్ల పెంపుకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక తెలంగాణ ప్రభుత్వం నుంచి కూడా గుడ్ న్యూస్ అందింది. డిసెంబర్ 5న విడుదల కానున్న ఈ సినిమాకు తెలంగాణ సర్కార్ కీలక అనుమతులు జారీ చేసింది. లేటెస్ట్‌గా విడుదలైన జీవో ప్రకారం, తెలంగాణలోనూ టికెట్ రేట్లు పెంచుకోవడానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ. 50, మల్టీప్లెక్స్‌లలో రూ. 100 వరకు అదనంగా పెంచుకోవచ్చని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే ఈ పెంచిన రేట్లు కేవలం విడుదలైన మొదటి మూడు రోజులు ఉంటాయి. అంటే డిసెంబర్ 5 నుంచి 7 వరకు మాత్రమే అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఇక అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బెనిఫిట్ షోలకు కూడా అనుమతి లభించింది. డిసెంబర్ 4వ తేదీ రాత్రి 8 గంటల నుంచి రాష్ట్రవ్యాప్తంగా థియేటర్లలో స్పెషల్ షో వేసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. ఈ షో టికెట్ ధరను రూ. 600గా నిర్ణయించారు. అంటే రిలీజ్‌కు ముందే అర్ధరాత్రి నుంచే బాలయ్య జాతర మొదలవ్వడం ఖాయం. ఈ జీవోలో మరో ఆసక్తికరమైన అంశం కూడా ఉంది. పెంచిన టికెట్ రేట్ల ద్వారా వచ్చే ఆదాయంలో 20 శాతాన్ని తప్పనిసరిగా మూవీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అకౌంట్‌కు జమ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇది సినీ కార్మికుల సంక్షేమానికి ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పొచ్చు. టికెట్ రేట్లు పెంచినా, అందులో కొంత భాగం మంచి పనికి వెళ్తుండటం అభినందనీయం.

భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమాకు ఈ రేట్ల పెంపు పెద్ద ఊరటనిస్తుంది. అడ్వాన్స్ బుకింగ్స్ ఇప్పటికే మొదలయ్యాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాల నుంచి పూర్తి మద్దతు లభించడంతో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు ఆనందంలో ఉన్నారు. బోయపాటి మార్క్ మాస్, బాలయ్య ఎనర్జీ, తమన్ మ్యూజిక్.. ఈ మూడు కలిస్తే బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రికార్డులు క్రియేట్ అవుతాయో చూడాలి. మొత్తానికి అన్ని అడ్డంకులు తొలగిపోయి, పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో ‘అఖండ 2’ థియేటర్లలోకి వస్తోంది. ఫ్యాన్స్ కు పండగ వాతావరణం తీసుకురావడానికి బాలయ్య రెడీ అయ్యారు. ఇక ఓపెనింగ్ లెక్క ఏ స్థాయిలో ఉంటుందో చూడాలి.

# కండలు లేవు, సిక్స్ ప్యాక్ లేదు.. ఆ లుక్ ఏంటి బాస్?



ఏడు పదుల వయసు అంటే సాధారణంగా రిటైర్ అయ్యే దశ. కానీ ఇక్కడ మాత్రం సీన్ వేరు. ఒక హీరో తన వయసును కేవలం ఒక నంబర్‌గా మార్చేసి, కుర్రాళ్లకు పోటీ ఇచ్చేలా తయారవ్వడం మామూలు విషయం కాదు. ఇండస్ట్రీలో ఎంతటి స్టార్ అయినా సరే, ఏజ్ బార్ అవుతున్నప్పుడు కొన్ని పరిమితులు ఉంటాయి. ఏమాత్రం తేడా వచ్చినా, గెటప్ సెట్ కాకపోయినా జనం ఇట్టే కనిపెట్టేస్తారు. దొరికిపోతారు. కానీ మెగాస్టార్ విషయంలో ఆ ఛాన్స్ ఎవరికీ దొరకడం లేదు. మన శంకర వరప్రసాద్ గారు ‘శశిరేఖ’ పాట కోసం చిరంజీవి వేసిన కాస్ట్యూమ్స్ చూస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. ఎరుపు రంగు షర్ట్, వైట్ ప్యాంట్ కాంబినేషన్ పర్ఫెక్ట్‌గా సెట్టయ్యింది. ఈ తరహా బట్టలు వేసినప్పుడు బాడీ లాంగ్వేజ్‌లో కాస్త లోపం ఉన్నా, మొహంలో ఓల్డేజ్ కనిపించినా ఆ మొత్తం లుక్ ఎబ్బెట్టుగా మారుతుంది. కానీ బాస్ ఆ డ్రెస్‌లో ఎంతో హుందాగా, అంతకుమించి స్టైలిష్‌గా కనిపించడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే, చిరు సిక్స్ ప్యాక్ చేయలేదు, భారీగా కండలు పెంచలేదు. కేవలం తన శరీర ఆకృతిని పర్ఫెక్ట్ గా మెయింటైన్ చేశారు. అనవసరపు ఆర్భాటాలు లేకుండా, సింపుల్ గా నిల్చున్నా ఆ స్టైల్ లో ఒక రాయల్టీ కనిపిస్తోంది. ఆ కాన్ఫిడెన్స్ చూస్తుంటేనే సగం వయసు తగ్గిపోయినట్లు అనిపిస్తోంది. ఫిట్నెస్ అంటే కండలు తిప్పుకోవడం కాదని, స్మార్ట్‌గా ఉండటమని ఈ లుక్ నిరూపిస్తోంది. గత కొన్నేళ్లుగా చిరంజీవి లుక్స్‌పై రకరకాల చర్చలు జరిగాయి. ‘గాడ్ ఫాదర్’ సినిమాలో సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో మెప్పించినా, అది వయసుకి తగ్గ పాత్ర. కానీ ఇప్పుడు చేస్తున్నది రొమాంటిక్ సాంగ్. ఇలాంటి సమయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా విమర్శలు తప్పవు. కానీ చిరు తీసుకున్న కేర్ వల్ల, ఇప్పుడు ఆ లుక్ వింటేజ్ రోజులను గుర్తు చేస్తోంది. ఈ మధ్య కాలంలో చిరంజీవి బెస్ట్ లుక్ ఇదేనని కామెంట్స్ వినిపిస్తున్నాయి.

ముఖంలో ఆ గ్లో, కళ్ళజోడు పెట్టుకున్న తీరు, నిల్చున్న స్టైల్.. ఇవన్నీ ఒక లెక్క ప్రకారం డిజైన్ చేసుకున్నట్లు ఉన్నాయి. తన వయసును కవర్ చేయడానికి గ్రాఫిక్స్ అవసరం లేకుండా, కేవలం తన ప్రజెంటేషన్ తోనే మ్యాజిక్ చేశారు. పక్కన నయనతార ఉన్నా, అందరి చూపు చిరు వైపే వెళ్లేలా ఆకర్షించడం సామాన్యమైన విషయం కాదు. సినిమా జయాపజయాలు పక్కన పెడితే, 70 ఏళ్ల వయసులోనూ తనను తాను ఇలా మలుచుకోవడం వెనుక ఉన్న కృషిని మెచ్చుకోవాల్సిందే. కుర్ర హీరోలు కూడా మెయింటైన్ చేయడానికి కష్టపడే గ్లామర్‌ని, చిరు ఇంత ఈజీగా ఎలా హ్యాండిల్ చేస్తున్నారో అర్థం కావడం లేదు. మొత్తానికి ఈ ఒక్క ఫోటోతో ‘బాస్ ఈజ్ ఆల్వేస్ బాస్’ అని మరోసారి రుజువైంది.

# హైదరాబాద్ బ్యూటీ కథ, పాత్ర తెలుసుకోకుండానే!



హీరోయిన్ ఎవరైనా కథ, అందులో తన పాత్ర తెలియకుండా ఏ సినిమాకు కమిట్ అవ్వదు. అలా కమిట్ అయిందంటే అది దర్శకులపై తనకున్న నమ్మకం మాత్రమే కారణమవుతుంది. కొన్ని సందర్భాల్లో దర్శక, నటుల మధ్య ఉన్న ర్యాపో కారణంగానూ ఇలాంటి సన్నివేశం కనిపిస్తుంది. తాజాగా హైదరాబాద్ బ్యూటీ అతిది రావు హైదరీ కూడా అంతేనంటోంది. పాత్రల కంటే నిర్మాతలు, దర్శకులే తనను ఎక్కువగా ఉత్సాహపరుస్తారంది. ఎందుకంటే తానెప్పుడు దర్శకుల బిడ్డనే అంటుంది. వాళ్ల అభిరుచికి తగ్గట్టు ఉండటమే తన పని అంది. పాత్ర గురించి తెలుసుకోనంది. ఏం జరుగుతుందో తెలియని చీకటి గదిలోకి వెళ్తోన్న చిన్న పిల్లాడిలా తాను ఉండాలనుకుంటుంటానంది. తాను ఏ పాత్ర ఎంచుకున్నా అందులో సీతాకోక చిలుకలా ఎగరాలనుకుంటుంటానంది. ఏ సినమాకు సంతకం చేసినా పాత్రల పరంగా అలా ఉండాలి? ఇలా ఉండాలి? అని ఎలాంటి సలహాలు ఏ దర్శక, రచయితకు ఇవ్వనని, వారు అప్రోచ్ అయ్యే విధానంతోనే సగం కమిట్ మెంట్ జరిగిపోతుందంది. తాను అలా కాకుండా మరోలా సినిమా కమిట్ అయితే ఎంతో అసౌకర్యంగా అనిపిస్తుందని తెలిపింది. నటిగా అదితిరావ్ హైదరీ ఇప్పటికే అన్ని భాషల్ని చుట్టేసింది. మాలీవుడ్తో మొదలై బాలీవుడ్, కోలీవుడ్, టాలీవుడ్ అన్ని పరిశ్రమల్లోనూ పని చేసింది. ఎక్కువగా హిందీ సినిమాలే చేసింది. అయితే నటిగా ఆ భాషలో సాధిం చాల్సినంత సక్సస్ అయితే సాధించలేదు. బాలీవుడ్ టఫ్ కాంపిటీషన్ నడుమ అమ్మడు నిలబడలేకపోయింది. ఈ క్రమంలో వివిధ భాషల్లో ప్రయాణాన్ని కొనసాగించింది.

టాలీవుడ్‌లో సమ్మోహనం సినిమాతో లాంచ్ అయింది. అటుపై అంతరిక్షంలో నటించింది. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన ‘వీ’లోనూ నటించింది. అనంతరం సిద్దార్ద్, శర్వానంద్ నటించిన మహా సముద్రంలో కనిపిం చింది. ఆ తర్వాత అమ్మడు హిందీ, తమిళ్‌లో పని చేస్తోంది. రెండేళ్ల క్రితం వెబ్ సిరీస్‌ల్లోకి ఎంట్రీ ఇచ్చింది. తాజ్, –హీరామండిలాంటి హిట్ సిరీస్‌ల్లోనూ భాగమైంది. ప్రస్తుతం ఓ సాతి రేలోనూ నటిస్తోంది. ఇటీవలే తెలుగు సినిమాలపై మరోసారి ఆసక్తిని వ్యక్తం చేసింది. మంచి అవకాశం వస్తే నటించడానికి తాను సిద్దంగా ఉన్నట్లు వెల్లడించింది. తెలుగు సినిమా పాన్ ఇండియా క్రేజ్ నేపథ్యంలో హీరోయిన్ల మధ్య కాంపిటీషన్ అంతే టఫ్‌గా ఉంది.

# నూతన సచివాలయ అధికారిని రాజమోహన్‌ను సన్మానించిన ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు



**అయినవిల్లి, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాష్ట్ర ప్రభుత్వ గ్రామ పంచాయతీల సంస్కరణలో భాగంగా అల్లవరం గ్రామపంచాయతీ గ్రేడ్-1, పంచాయితీ కార్యదర్శిగా పనిచేసి ప్రమోషన్‌పై అయినవిల్లి మండలం నూతన సచివాలయ అధికారి కె.రాజమోహన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అయినవిల్లి ఎంపిడిఓ జీ.వి సరోవర్ మరియు డిప్యూటీ ఎంపీడీవో శ్రీవాణి బెహరా, గ్రామ పంచాయతీల కార్యదర్శి సంఘ అధ్యక్షులు కె.బులి వీరన్న, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా కె.రాజమోహన్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ వారి యొక్క సహాయ సహకారములతో మరియు ఎంపీడీవో జీ. సరోవర్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీవాణి బెహరా, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సహాయ సహకారములతో అయినవిల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి మరియు మండలాన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు జరపడంలో మొదటి స్థానంలో ఉండడానికి అందరం సమన్వయంగా కలిసి పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు వద్దామని తెలిపినారు. తనకు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కె.రాజమోహన్ కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.వి సరోవర్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీవాణి బెహరా, కార్యాలయ పరిపాలనాధికారి లక్ష్మీ, రాజబాబు, గౌరీ శంకర్, పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు కె.బుల్లి వీరన్న, సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, డిప్యూటీ ఎంపీడీవో కంప్యూటర్ ఆపరేటర్ బిందు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ శంబర పోలమాంబ అమ్మవారి జాతర సందర్భంగా బహిరంగ వేలం



**మక్కువ, (రాజధాని వార్తలు):** మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి రాష్ట్ర ప్రభుత్వం జాతరగా గుర్తింపు పొందిన శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం 2025-26 సంవత్సరం జాతర ఉత్సవములు సందర్భంగా వివిధ రకాల ఐటమ్లకు టెండర్ కం బహిరంగ వేలం పాటలు ఈ దినం అనగా తే 3-12-2025 ది బుధవారం ఆలయ కార్యనిర్వహణ అధికారి, ఛైర్మన్, దేవదాయ శాఖ ఉన్నతాధికారులు, గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, గ్రామ ఉప సర్పంచ్, మాజీ ఛైర్మన్లు, గ్రామ పెద్దలు ధర్మకర్తల మండలి సభ్యులు సమక్షంలో నిర్వహించడమైనది. చీరలు, రవికలకు గత సంవత్సరం 2024-25 సంవత్సరంనకు 4,05,000/- రాగా 2025-26 సంవత్సరంనకు రూ.4,40,000/ వచ్చినది. 35 వేలు రూపాయలు పెరిగినది. కొబ్బరి ముక్కలు నిమిత్తం 2024-25 సంవత్సరంనకు 5,51,000/లు రాగా 2025-26 సంవత్సరంనకు రూ,,6,01000 /- వచ్చినది. 50 వేల రూపాయలు పెరిగినది. తలనీలాలు నిమిత్తం 2024-25 సంవత్సరంకు రూ.3,37,600/- లు రాగా 2025-26 సంవత్సరంనకు రూ. 3,42,000/- వచ్చినది. 4 వేల నాలుగు వందల రూపాయలు పెరిగినది. అమ్మవారి లామినేషన్ ఫోటోలు, మరియు వనం గుడి వద్ద దీపాలు పెట్టుకొనే హక్కునకు పాడుకొనేవారు ఎవరూ పాడనందున వాయిదా వేయడమైనది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ తనిఖీదారు ఎన్.రాజ కుమారి, ఆలయ ఛైర్మన్ నైధాన చిన్న తిరుపతి, సర్పంచ్ వేదుళ్ళ సింహాచలమమ్మ, ఎంపిటిసి తీళ్ల పోలినాయుడు, ఉప సర్పంచ్ అల్లు వెంకటరమణ, ధర్మకర్తల మండలి సభ్యులు గొల్లపల్లి లలిత కుమారి, గోట్టాపు భవాని, వంజరాపు రాము, సోనాయిల సత్యమ్మ, అఖ్యాన సింహాచలం మాజీ ఛైర్మన్ వసంతల భాస్కరరావు, గంజి కాశి నాయుడు, ఆలయ రివున్నాయులు అక్యాన నర్సింగరావు, ఆలయ ఆశాదీలు, బి శ్రీనివాస్ కార్యనిర్వాహణ అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

# సీతంలో సి.ఎస్.ఇ. విభాగం ఆధ్వర్యంలో “వెబ్ టెక్నాలజీస్” పై ముగిసిన కార్యశాల

**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో “సీనియర్స్ లెడ్ వర్క్ షాప్ ఆన్ వెబ్ టెక్నాలజీస్” అనే పేరుతో ప్రత్యేక కార్యశాలను నవంబర్ 26 నుండి డిసెంబర్ 3 వరకు నిర్వహించారు. ఈ ఈ కార్యశాలలో హెచ్.టి.ఎం.ఎల్., సి.ఎస్.ఎస్ మరియు జావా స్క్రిప్ట్ వంటి కీలక వెబ్ టెక్నాలజీలు మరియు టూల్స్‌పై ప్రాయోగిక శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు స్వయంగా రిస్పాన్సివ్ వెబ్ అప్లికేషన్లు తయారుచేసి చేసి అభివృద్ధి చేయగలిగేలా మార్గనిర్దేశం చేశారు. సీనియర్ విద్యార్థులు ప్రణవ్ సాయి, పూర్ణ చంద్రశేఖర్, వంశీ కృష్ణ ట్రైనర్లుగా వ్యవహరిస్తూ, కాన్సెప్ట్‌లు వివరించిన తర్వాత ప్రతి టాపిక్‌కు సంబంధించిన మినీ ప్రాజెక్ట్‌లను విద్యార్థులతో చేయించారు. ఈ అనుభవాన్ని ఉపయోగించుకుని జూనియర్‌లు తమ పోర్ట్‌ఫోలియోలను మెరుగుపరుచుకోవాలని, హ్యాకథాన్‌లలో పాల్గొనాలని మరియు వెబ్/సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్ ఇంటర్న్‌షిప్స్, ప్లేస్మెంట్స్ కోసం సిద్ధమయ్యాలని వారు సూచించారు. ఈ సందర్భంగా సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణ్ రావు మాట్లాడుతూ, విద్యార్థులే ముందుండి నిర్వహించే ఇలాంటి టెక్నికల్ వర్క్‌షాప్‌లు సీతం క్యాంపస్‌లో ఉన్న ఇన్నోవేషన్ కల్చర్‌కు ప్రతీక అని అభిప్రాయపడ్డారు. సీనియర్‌లు జూనియర్‌లను మార్గనిర్దేశం చేయడం ద్వారా టెక్నికల్ నాలెడ్జ్‌తో పాటు లీడర్‌షిప్, కమ్యూనికేషన్, టీమ్‌వర్క్ వంటి నైపుణ్యాలు కూడా మెరుగుపడతాయని, ఇవే ఐటి రంగంలో విజయానికి బలమైన పునాది అని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి విద్యార్థి సమన్వయకర్తలను అభినందిస్తూ, ఔట్‌కమ్-బేస్డ్ ఎడ్యుకేషన్, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఈఈ కార్యాశాలను రూపొందించినందుకు సిఎస్సి విభాగ అధ్యాపకులను అభినందించారు. నిరంతరం ప్రాజెక్ట్-బేస్డ్ లెర్నింగ్, టూల్ ప్రాక్టీస్ ద్వారా విద్యార్థులు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్స్ మరియు నూతన టెక్నాలజీ సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే స్థాయికి వస్తారని ఆయన పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ గోలాజాపు వేణు మాధవ రావు ఈ వెబ్ టెక్నాలజీస్ కార్యశాల ద్వారా విద్యార్థుల అకాడమిక్ ప్రాజెక్టులు, సరికొత్త ఆలోచనలు మరియు ప్లేస్మెంట్ సంసిద్ధత మరింత బలపడుతుందని అన్నారు. భవిష్యత్తులో కూడా సీనియర్-జూనియర్ కలిసిపని చేసే విధానంలో తాజా టెక్నాలజీలపై మరిన్ని ప్రోగ్రామ్‌లు నిర్వహించి, సీతం విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సన్నద్ధం చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.



# శివారు ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాము

## - భద్రాచలం సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ

**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలో గల జగదీష్ కాలనీ, ఎంపీ కాలనీ, ఏ ఎస్ ఆర్ కాలనీ, మనుబోతుల చెరువు, రాజీవ్ నగర్ కాలనీ, సీతారామ నగర్ కాలనీ, గోల్డుస్మిత్ కాలనీ, ఎంపీ కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాము అని సిపిఎం, జీడీపి పార్టీలు బలపరిచిన బి.ఆర్.ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ అన్నారు. బుధవారం నాడు బి ఆర్ ఎస్, సిపిఎం, జీడీపి వార్డు అభ్యర్థుల విజయం కాంక్షిస్తు 8వ వార్డు సున్నం గంగ, 15వ వార్డు ఊకె పుష్పలత, 17వ వార్డు కణితి రాధ, 18వ వార్డు తెల్లం కామేశ్వరి గెలిపించాలన్నారు. శివారు ప్రాంతాల అభివృద్ధి మా లక్ష్యం” అనే నినాదంతో రామకృష్ణ మరియు కూటమి అభ్యర్థులు నేడు ఇంటింటికి తిరుగుతూ తమ వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా వారు స్థానిక ప్రజలను కలిసి, తమ కూటమి లక్ష్యాలను, ముఖ్యంగా శివారు ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి రూపొందించిన ప్రణాళికలను వివరిస్తున్నారు. ఓటర్ల మద్దతు కూడగట్టుకోవడమే లక్ష్యంగా ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులు గుండు శరత్ గడ్డం స్వామి చింత అరుణ కొరస చినబాబు వైవి రావు గౌతమి లక్ష్మణ్ నాయుడు స్వాతి రవి సాయిరాం పాల్గొన్నారు



# తల్లిదండ్రులు దివ్యాంగులైన పిల్లలను ప్రోత్సహించండి : మేజిస్ట్రేట్ విజయ్ రాజ్ కుమార్



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** తల్లిదండ్రులు దివ్యాంగులైన పిల్లలను భారముగా భావించవద్దని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. విజయ్ రాజకుమార్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వము విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు అనేక రాయితీలు, రిజర్వేషన్లు కల్పిస్తుందన్నారు. వీటి వివరాలు తెలుసుకుని ఆ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎస్. విమలమ్మ, బి.సాయి చక్రధర్, ఐ.ఈ.ఆర్.టి ఉపాధ్యాయులు వై.శ్రీనివాసరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు


## - మాదక ద్రవ్యాల వాడకం వలన యువతరం నిర్వీర్యం అవుతుంది - గ్రామాలలో మాదక ద్రవ్యాల క్రయ విక్రయాలు జరిపిన, వినియోగించిన కఠిన చర్యలు : సి.ఐ జి.ఏ.వి రమణ




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని బూడిపేట గ్రామంలో ప్రత్యేక జాతీయ సేవా పథకం వారోత్సవాలలో భాగంగా బూడిపేట గ్రామంలో మాదక ద్రవ్యాల నియంత్రణకై అవగాహన సదస్సు బుధవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఏవి రమణ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సి.ఐ జి.ఏ.వి రమణ మాట్లాడుతూ యువతపై పెరుగుతున్న మాదగ ద్రవ్యాల ప్రభావం, మాదకద్రవ్యాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. మాదకద్రవ్యాల నివారణ కొరకు సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఆయన కోరారు. మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కలిగించేందుకు గ్రామంలో సి.ఐ జి.ఏ.వి రమణ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. గ్రామాలలో మాదక ద్రవ్యాల క్రయ విక్రయాలు చేసిన మాదక ద్రవ్యాలు వినియోగించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు సంబంధించి ఎవరైనా సమాచారం అందజేస్తే అటువంటి వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందని సి.ఐ జి.ఏ.వి రమణ భరోసా ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో మధ్యాహ్నం ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ ఎన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ‘ప్లాస్టిక్‌కు నో చెప్పండి’, ‘పర్యావరణాన్ని కాపాడండి’ వంటి నినాదాలతో గ్రామ ప్రజలకు సందేశం అందించారు. దావాలపేట గ్రామంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వి.భాను ప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామమంతా పచ్చదనం - పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పచ్చదనం - పరిశుభ్రత అనే భావనను గ్రామ ప్రజల్లో కలగజేసే విధంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే కిరణ్ కుమార్ నాయుడు, అచ్యుతరావు, అచ్చం నాయుడు, ఈ.శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు, వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.


# సీనియర్ జర్నలిస్ట్ రెడ్డి బాబుని పరామర్శించిన బీఎస్పీ ఇంచార్జ్ పోలమూరి మోహన్ బాబు





**అమలాపురం, (రాజధాని వార్తలు):** హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉప్పలగుప్తం మండలం సీనియర్ జర్నలిస్ట్ రెడ్డి బాబు విషయం తెసుకున్న బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరు మోహన్ బాబు, మరియు సరిపల్లి సర్పంచ్ గెడ్డం సురేష్ బాబు ఆసుపత్రిని సందర్శించి సీనియర్ పాత్రికేయులు రెడ్డి బాబు ని పరామర్శించి ఆయన తొందరగా కోలుకోవాలని, వేడుకుంటూ.. ఆయనకు ధైర్యం చెప్పారు. వీరు వెంట జల్లి రామ దుర్గాప్రసాద్, సవరపు మీరా సాహెబ్, తదితరులు ఉన్నారు.

# సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి



**తిరుపతి, (రాజధాని వార్తలు):** సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలు ఎవరైనా సరే సఖి వన్ స్టాప్ ప్రతినిధి కదిలించే వార్త సెంటర్‌ను ఆశ్రయించవచ్చునని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ ప్రాంగణం నందు సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళ్ళూరుపేట ఎంఎల్ఏలు ఆరణి శ్రీనివాసులు, నెలవల విజయశ్రీ, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్,రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్, బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, డిఆర్ఓ నరసింహులు, ఐసిడిఎస్ పిడి వసంత బాయి, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ ఆపదలో ఉన్న సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సఖి వన్ స్టాప్ సెంటర్‌ను తిరుపతి గవర్నమెంట్ మెటర్నరీ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిందని, ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా సరే వన్ స్టాప్ సెంటర్‌ని ఆశ్రయించవచ్చున్నారు. మహిళలకు ఉమెన్ హెల్ప్ లైన్ 181 కూడా ఉచితంగా కలదని తెలిపారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ నందు మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్, లీగల్లేడు, పోలీసు సహాయము, వైద్య సహాయము మరియు షెల్టర్ కూడా ఇవ్వబడుతుందన్నారు.

# మట్టి పాత్రలను ప్రోత్సహిద్దాం - ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం





**అమలాపురం, (రాజధాని వార్తలు):** పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రత్యామ్నాయంగా మట్టి పాత్రల తయారీని ప్రోత్స హించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుం దని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మట్టి పాత్రల తయారీ కుమ్మరి సామాజిక వర్గ ప్రజలతో కలెక్టరేట్‌లో బుధవారం ఆమె సమావేశం నిర్వహించారు. పర్యా వరణానికి ఆరోగ్యానికి మేలు చేసే మట్టిపాత్రలు తయారీ కై చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. పాత్రల తయారీకి అనువైన మట్టి లభించే లంక ప్రాంతాలను గుర్తించి నివేదిక జిల్లా పౌరసర ఫరాల అధికారికి అందించాలని కోరారు. ఎస్సీ, బీసీ కార్పొ రేషన్ ద్వారా ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరుకు ఎల్డిఎం కృషి చేయాలని ఆదేశించారు. గ్రామాలలో ఖాళీ స్థలాలను గుర్తించి కుమ్మరి పరిశ్రమకు కేటా యించడం జరుగుతుందన్నారు. విద్యుత్ సబ్సిడీ ఇచ్చేందుకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్నారు. ఉద్యాన నర్సరీలలో మొక్కల కుండీలు మట్టి పాత్రతో తయారు చేసినవి ప్రోత్సహించేందుకు చర్యలు చేపడతామన్నారు. రైతు బజార్లలో ఒక షాపును మట్టి పాత్రలు అమ్మేందుకు కేటాయిస్తా మన్నారు. సంక్రాంతికి మట్టి పాత్రలు ప్రోత్సహించే దిశగా కలెక్టరేట్ నందు ప్రతి ఉద్యోగికి మట్టి పాత్రలు సరఫరా చేస్తామని తెలిపారు. కుమ్మరి పరిశ్రమకు అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తా మన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ ఉదయ భాస్కర్ మాట్లాడుతూ మట్టి పాత్రలు పర్యావరణానికి అను కూలమైన వని,ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. ప్లాస్టిక్ వల్ల వచ్చే కాలు ష్యాన్ని మట్టి పాత్ర నివారిస్తాయన్నారు. రానున్న జూన్ నాటికి సింగిల్-యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ జిల్లాగా మారాలనే ప్రధాన లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు సాగుతున్నాయన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు మట్టిలో వందల సంవత్సరాల పాటు కలవని జలచరాలు, భూసారాన్ని దెబ్బతీస్తున్నాయన్నారు. మట్టి పాత్రలలో వండిన ఆహారం పోషకాలను అందిస్తుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్లు, ఆసుపత్రుల్లో మట్టి పాత్రలు తప్పనిసరి చేస్తూ, సబ్సిడీలు, డిస్కౌంట్లు అందిస్తామన్నారు. ప్లాస్టిక్ వినియో గం పెరిగిపోవడంతో పర్యావరణం తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొం టుందని శాలివాహన కుమ్మరి ప్రతినిధి విజయ కుమారి అన్నారు. సముద్రాలు, నదులు, నేల, వాతావరణం ఏదీ ప్లాస్టిక్ ప్రభావం నుండి తప్పించుకోలేక పోతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితిలో మన సంప్రదాయ కళను, పర్యావరణాన్ని రక్షించే దిశగా మట్టి పాత్రల వినియోగం ఎంతో అవసరమన్నారు. కుమ్మరి కుటుంబా లకు ప్రోత్సాహం ఇచ్చే బాధ్యత సమాజంపై ఉందన్నారు. మట్టిపాత్రలు ఆరోగ్యపరంగా సురక్షితమైనవని వేడి, చల్లదనం సహజంగా నియంత్రించే లక్షణం మట్టిలో ఉందన్నారు. మార్కెట్లో ప్లాస్టిక్ ఉత్పత్తులు చౌకగా రావడంతో కుమ్మరి వృత్తి కళ క్రమంగా నశిస్తోందన్నారు.

కుమ్మరి కళాకారులను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం, సహజమైన ఆరోగ్యకర జీవన శైలిని పర్యావరణ హితమైన భవిష్యత్తును పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కాశీ విశ్వేశ్వరరావు, డి సి హెచ్ ఎస్ కార్తీక్, సాంఘిక సంక్షేమ శాఖ సాధికారత అధికారిని జ్యోతిలక్ష్మి దేవి, అదనపు డిఎంహెచ్వో భరత లక్ష్మి, కుమ్మరి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు ఆదాయం సర్క్యులర్ ఎకానమీ

**- జిల్లా జి.వి.ఎ. పెరుగుదలకు రైతులే బలమైన ఆధారం : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**





**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో వ్యవసాయ రంగాన్ని సమగ్రంగా బలోపేతం చేయడం, రైతుల ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా రైతులతో వర్క్ షాపులు నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బొండపల్లి మండలం గొట్లాం రైతు సేవ కేంద్రంలో ఏర్పాటుచేసిన వర్క్ షాప్ లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రైతు ఆదాయం పెంపుతో కూడిన సర్క్యులర్ ఎకానమీ మోడల్‌గా ప్రభుత్వం గుర్తిం చిందని, ప్రతి శాఖ సమన్వయంతో వ్యవసాయ ఉత్పాదకతను పెంచే చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా జి.వి.ఎ పెరుగు దలకు వ్యవసాయ రంగం కీలకమన్నారు. రైతు ఆదాయం పెరిగితే జిల్లా ఆర్థిక ప్రగతి వేగవంతమవుతుందని పేర్కొన్నారు. రైతులను ఉద్యాన పంటల వైపు విస్తృతంగా ప్రోత్సహించాలని, ముఖ్యంగా ఆయిల్ పామ్, మామిడి, జీడిపప్పు వంటి పంటల్లో మొదటి ఐదు సంవత్సరాలు అంతర పంటలు వేసి అదనపు ఆదాయం పొందే అవకాశాలను వివరించాలని ఆదేశించారు. అంతర పంటలతో రైతుకు తక్షణ ఆదాయం లభించడంతో పాటు, ప్రధాన పంటలకు అనువైన నేల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని చెప్పారు. డ్రోన్లు, మట్టి ఆరోగ్య కార్డులు, మొబైల్ యాప్‌ల ద్వారా నిరంతర పర్యవేక్షణ వంటి అధునాతన టెక్నాలజీ వినియోగం వ్యవసాయంలో తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతుల ఉత్పత్తులకు విలువ జోడించేందుకు గ్రామ, మండల స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని, యువతను కూడా ఈ రంగంలో ప్రోత్సహించాలని సూచించారు. డిసిసిబి చైర్మన్ నాగార్జున మాట్లాడుతూ, రైతుల ఆదాయం, జీవన ప్రమా ణం పెరగాలంటే వినూత్న పద్ధతుల్లో, మార్కెట్ డిమాండ్‌కు అను గుణంగా పంటలు పండించాల్సిన అవసరం ఉందని సూచిం చారు.

పండిన పంటలను గ్రేడింగ్, ప్యాకింగ్, నాణ్యత ప్రమాణా లతో విక్రయిస్తే మంచి లాభాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు. రైతులు పంటలు పండిస్తూనే అరకొర జీవితం గడుపుతున్నారనీ, ఈ పరిస్థితి మారాలంటే ప్రస్తుత పద్ధతులను మార్చాలని స్పష్టం చేశారు. వ్యవసాయ ఖర్చులను తగ్గిస్తూ, ఉత్పత్తిని పెంచే ఆధునిక సాంకేతికత వైపు రైతులను తీసుకె ళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా, డిసిసిబి తరఫున ఇళ్లలో రూఫ్ గార్డెనింగ్ కోసం సహకారం అందిస్తామని తెలిపారు. ఇది కుటుంబ స్థాయి ఆహార భద్రతకు, పట్టణాలలో పచ్చదన విస్తరణకు దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పడాల అరుణ, బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, ఏఎంసి చైర్మన్ గోపాల్ రాజు, జనసేన ఇన్చార్జ్ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి జిటి రామారావు, పలువురు రైతు సంఘం ప్రతినిధులు, రైతులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తంగా ఉండాలి

**- ప్రజలెవ్వరూ ఆందోళన చెందవద్దు...సింపుల్ చికిత్సతో వ్యాధి మటుమాయం : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ పరంగా జిల్లాలో ఎటువంటి స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కానప్పటికి ఇతర జిల్లాలలో నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి సూచించారు. అదేవిధంగా వైద్య అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఓరియాంటియా సుట్సుగామిషి అనే బాక్టీరియా వల్ల ఈ వ్యాధి కలుగుతుందని, పొదలు, పంటచేలు, గడ్డి మైదానాల్లో ఉండే సంక్రమిత చిగర్ మైట్స్ కాట్లు వేయడం ద్వారా వ్యాధి మనుషులకు సంక్రమిస్తుందని కలెక్టర్ తెలిపారు. అయితే ప్రజలందరూ ఆందోళన చెందవద్దని, అనుమానం ఉంటే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకుంటే సులభంగా బయటపడవచ్చు అని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఆకస్మికంగా అధిక జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, అలసట, శరీరంపై దద్దుర్లు కనిపించడం, మరియు కాటు వేసిన చోట నల్లటి పూతలాగా కనిపించే గాయం (ఎస్కార్) కనిపించడం స్క్రబ్ టైఫస్ లక్షణాలని వివరించిన కలెక్టర్, ఇటువంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. స్క్రబ్ టైఫస్‌కు డాక్సిసైక్లిన్ మందు అత్యంత ప్రభావవంతమైనదని, వైద్యుల సూచన మేరకు చికిత్స తీసుకుంటే రోగం పూర్తిగా నయమవుతుందన్నారు. గర్భిణీలు, చిన్నపిల్లలలో అజిత్రమైసిన్ వంటి ప్రత్యామ్నాయ మందులు వైద్యుల సలహా మేరకు వాడుకోవాలని సూచించారు. అవసరమైన మందులన్నీ ప్రతి పీహెచ్సీ సిహెచ్, వెల్నెస్ కేంద్రలలో, ప్రభుత్వ ఆసుపత్రు లలో ఉచితంగా లభ్యమవుతాయని అవసరమైన వారు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఈ వ్యాధికి వ్యాక్సిన్ అందుబాటులో లేనందున మైట్స్ కాట్లను నివారించడమే ప్రధాన రక్షణ చర్యగా DEET ఉన్న రిపెలెంట్లు వాడటం, పొడవైన దుస్తులు ధరించడం, పెర్మెత్రిన్‌తో దుస్తులను శు భ్రపరచడం, ఇళ్ళు, చెరువు పరిసరాల్లో పొదలు, గడ్డి తగ్గించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల వారు స్వార్థంతో స్వప్రయోజనాల కోసం, స్క్రబ్ టైఫస్ పాజిటివ్ ఉందని భయభ్రాంతులను చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి ద్వారా అటువంటి వారికి నోటీసులు జారీ చేయడంతో పాటు అన్ని ప్రైవేట్ వైద్య సంస్థల తో రేపు గురువారం సమావేశం ఏర్పాటుకు ఆదేశించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# విద్యా సంస్థల బస్సుల తనిఖీ



**అమలాపురం, (రాజధాని వార్తలు):** అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్ర మైన అమలాపురంలో విద్యా సంస్థలకు చెందిన పలు బస్సులను జిల్లా రవాణా అధికారి బుధవారం తనిఖీలు నిర్వహించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నా మని జిల్లా రవాణా అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. అయితే ఒక్కోసారి అనుకోకుండా ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా స్కూల్, కళాశాలల బస్సుల నుంచి సురక్షితంగా బయట కు చేరుకోవాలో విద్యార్థులకు వివరించాలన్నారు. రహదారి భద్రత, ప్రమాదాల నివారణ ముందస్తు చర్యల్లో భాగంగా అమలా పురంలో ఒక విద్యాసంస్థకు చెందిన 29 బస్సులను ఆయన తనిఖీ చేసి సాంకేతికపరమైన లోపాలను గుర్తించి వారం రోజు ల్లోగా సరిచేయించాలని అక్కడి కక్కడే స్కూల్ యజమాన్యానికి నోటీసులు జారీ చేశామని శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి స్కూలు, కళాశాలల యాజమాన్యాలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ రవికుమార్, జ్యోతి సురేష్, కౌశిక్ పాల్గొన్నారు.


# రెండో రోజు కొనసాగిన రైల్వే లోకో రన్నింగ్ స్టాఫ్ నిరాహార దీక్ష


**- రైల్వే డిపార్ట్మెంట్, కేంద్ర ప్రభుత్వం రన్నింగ్ స్టాఫ్ భద్రత, ఆర్థిక సమస్యలపై తక్షణమే స్పందించాలి : సిఐటియు డిమాండ్**




**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ పిలుపు మేరకు 48 గంటల నిరహార దీక్ష రెండవ రోజు విజయనగరం రైల్వే టూల్స్ ఆఫీస్ వద్ద కొనసాగిం చారు. సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు ఏ. జగన్మోహన్రావు, బి.రమణ, డివైఎఫ్ఐ నాయకులు బి.సతీష్‌లు శిబిరాన్ని సంద ర్శించి మద్దతు ప్రకటించారు. బ్రాంచ్ సెక్రటరీ సి.ఎస్.రావు, ఆ డిషనల్ డివిజన్ సెక్రెటరీ ఐ.సింహాచలం, గూడ్స్ యూనియన్ ట్రెజరర్ పడాల రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నవంబర్ 21న ప్రైవేటు పెట్టిన లేబర్ కోడ్స్ తక్షణమే ఉపసంహరిం చుకోవాలన్నారు. 2024 జనవరి 1 నుంచి డి ఏ 50 శాతం పెరుగుదలకు అనుగుణంగా టిఏ రేట్లు పెరుగుదల జరిగిందని దానికి సమానంగా కిలోమీటర్ భత్యంలో 25 శాతం పెంపు కల్పించాలన్నారు. కెఎంఏలో 70 శాతం ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని, రైల్వే బోర్డు ఆదేశాలకు అనుగుణంగా పని గంటలను 9 గంటలకు కుదించాలని, వారంతపు విశ్రాంతి 30 నుంచి 46 గంటలకు పెంచాలని, నిరంతర రాత్రి డ్యూటీలు ను 2 కి కుదించాలని, డ్యూటీలో 72 గంటల పాటు ఉండాల్సి వస్తుందని, 36 గంటల్లో తిరిగి హెడ్ క్వార్టర్ కు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏఎల్‌పి నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని, లోకో క్యాబ్లలో టూల్ బాక్స్ మరియు ఎఫ్ఎస్‌డిని అమర్చాలని డిమాండ్ చేశారు. ఇవన్నీ రైల్వే బోర్డు ఆదేశాలల్లో ఉన్నా అమలు జరగటం లేదన్నారు. రైల్వే రన్నింగ్ స్టాఫ్ భద్రత మొదటి ప్రాధాన్యతగా కేంద్ర ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని, మంచి నీరు, టాయిలెట్స్ లేకవటంతో తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని, భోజనంలో కూడా నాణ్యత లేదని, వారంలో ఒక్క రోజు పూర్తిగా కుటుంబంతో గడపటానికి సమయం లేదని, ట్రాకులు, ట్రైన్లు పెరుగుతున్నాయి, సిబ్బంది మాత్రం 15 లక్షలు నుంచి 11 లక్షలకు తగ్గారని, ఖాళీలను భర్తీ చేయకుండా పని గంటలు 8 నుంచి 12 గంటలకు పెంచుతూ ఇటీవల కేంద్రం ఇచ్చిన సర్క్యులర్‌ను అమలు చేయాలని చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా అయితే డ్యూటీలు ఎలా చేయాలని ప్రశ్నించారు. శాంతి యుతంగానే మా యొక్క నిరసన వ్యక్తం చేస్తున్నామని, ప్రభుత్వం, రైల్వే బోర్డు స్పందించకపోతే దేశవ్యాప్తంగా ఏ పోరాటానికి పిలుపునిచ్చిన సిద్ధంగా ఉంటామని తెలిపారు. నిరాహార దీక్షలో నాయకులు, సభ్యులు, జి ఎస్ కుమార్, కే శ్రీనివాసరావు, సతీష్, టి.పూర్ణ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కరపలో వైభవంగా పంచామృతాభిషేకాలు





**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్, కరప మండలం వేణుగోపాల స్వామి వారి ఆలయంలో బుధవారం హనుమత్ వ్రతాల సందర్భంగా అభయ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవముగా నిర్వహించారు. మార్గశిర మాస పర్వదినమైన హనుమత్ వ్రతాల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో నిండి ఆధ్యాత్మికోత్సవ వాతావరణం నెలకొంది. ఉపాలయంలో ప్రతిష్టి తమైన అభయ ఆంజనేయ స్వామివారికి పెద్దింటి అనంతాచార్యులు, గోపాలకృష్ణ స్వామి చేతుల మీదుగా పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి భక్తులకు దైవదర్శనం కల్పించారు. అనంతరం సంప్రదాయ బద్ధంగా సింధూర పూజ, తమలపాకు పూజలు నిర్వహించగా భక్తులు సింధూరం, నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేస్తూ భక్తుల తమ మొక్కులు సమర్పించుకున్నారు. దేవస్థానం అర్చ కులు, కైకవోలు కేశవస్వామి నేతృత్వంలో కార్యక్రమాలు సజావుగా కొనసాగాయి. శ్రీనివాసుల సత్య మూర్తి, కాశ్యప శర్మ పర్యవేక్షణలో శ్రీ హనుమత్ సహిత సుదర్శన హోమం, పూర్ణాహుతి కార్యక్ర మాలు వైభవంగా నిర్వహించగా పెద్దింటి ఆచార్యులు పూర్ణాహుతి సేవలను పర్యవేక్షించారు. హోమం అనంతరం భక్తులకు తీర్థప్ర సాదాలు పంపిణీ చేయగా, పెద్ద ఎత్తున వచ్చిన భక్తులు భక్తి పరవశంతో స్వామి సేవలో పాల్గొన్నారు. మార్గశిర మాసంలో నిర్వహించే ఈ హనుమత్ వ్రతాలు ఆంజనేయ స్వామి భక్తుల విశ్వాసం, సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతీ సంవత్సరం విశేషంగా నిలుస్తు న్నాయి.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call

## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688899
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# గంజాయిని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## - గంజాయి విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోండి - సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపండి, పేర్లు గోప్యంగా వుంటాయి - డ్రగ్స్ రహిత కోవూరు నా లక్ష్యం - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గ తెలుగు యువత గంజాయికి వ్యతిరేకంగా గళం విప్పింది. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమక్షంలో కోవూరు తెలుగు యువత నాయకులు "గంజాయి వద్దు బ్రో" పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ స్ఫూర్తితో గంజాయి రహిత కోవూరు సాధన కోసం కృషి చేస్తానన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో గంజాయి అమ్మకాలు మరియు సేవనం జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులను ఆదేశించారు. యువతను చైతన్య పరచడానికి "గంజాయి వద్దు బ్రో" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కోవూరు తెలుగు యువత నాయకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించారు. గంజాయిని అరికట్టడంలో ప్రజల సహకారం అవసరమని గంజాయికి సంబంధించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి పేర్లు పోలీసులు గోప్యంగా వుంచుతారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, వేమారెడ్డి బాలకృష్ణా రెడ్డి, కేతంరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత నాయకులు సాయి జయంత్ రెడ్డి, సాయితేజ రెడ్డి, టిడిపి ఇందుకూరు పేట, బుచ్చి టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, గుత్తా శ్రీనివాసరావు, మరియు యువ నాయకులు గురు మహేష్, హరి, లోకేష్, పవన్, నయాజ్, వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ జాతరలో పాల్గొన్న తుడా చైర్మన్



**తిరుపతి, (రాజధాని వార్తలు):** చంద్రగిరి పట్టణంలో నాలుగు గంగమ్మల జాతర మహోత్సవంలో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా జమ్మండ్ల వీధి, ఆకుతోట నడి వీధి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నడి వీధి గంగమ్మ ఆలయాలకు విచ్చేసిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుకు భరోసా కల్పించాలి

## - రైతే దేశానికి వెన్నుముక.. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : కలెక్టర్




**అమలాపురం, (రాజధాని వార్తలు):** రైతులు దేశానికి వెన్నుముకని రైతులకు మేమున్నామనే భరోసా కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహే ష్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. పి గన్నవరం మండల పరిధిలో పోతుకూరులో బుధవారం రైతు సేవా కేంద్రంవద్ద ఏర్పాటుచేసిన రైతన్న మీకోసం గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రైతు సంక్షే మమే పరమావధిగా పలు కార్యక్రమాలను అమలు చేస్తూ రైతాంగానికి అన్ని విధాల అండగా నిలు స్తోందని ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహించి గ్రామసభలో 2025-26 రబీ, 2026 ఖరీఫ్, 2026-27 రబీ పంటల ప్రణాళికలపై చర్చించడంతోపాటు నీటి నిర్వహణ, పంట బీమా, రుణాలు, మార్కెట్ సదుపాయాలు, సహాయ పథకాలపై రైతు అభిప్రాయాలు, సూచనలు సేకరించి కార్యాచరణ ప్రణాళికలను రచించనున్నట్లు తెలిపారు. దేశానికి రైతులే వెన్నుముకని ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో సేంద్రీయ వ్యవసాయం ఎక్కువ విస్తీర్ణంలో అమలు చేయాలని జిల్లాలో లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న హైబ్రిడ్ వరి వంగడాలను సాగు చేయాలని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అన్నదాత సుఖీభవ పథకం రైతులకు సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం అందిస్తోందని డ్రోన్ టెక్నాలజీ, నానో యూరియా వాడకాన్ని పెంచుకొని పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుంటూ అధిక దిగుబడులు పొందాలన్నారు. కొబ్బరిలో అంతర్ పంటగా భూసారాన్ని బట్టి కోకో వంటి సాగును చేపడుతూ అదనపు ఆదాయాన్ని అర్జించాలన్నారు. యూరియా సరఫరా నత్రజని వాడకం ఎరువుల స్టాకు వంటి అంశాలపై సచివాలయ సహాయకుల ద్వారా ఆరా తీశారు. నరేగా అనుసంధానంతో అంతర్ పంటల సాగుకు అవకాశాలు ఉన్నాయని ఆ దిశగా రైతాంగం ముందుకు సాగాలన్నారు. అనంతరం సెగ్మా సి ఫుడ్స్ ఆక్వా రొయ్యల కోల్డ్ స్టోరేజ్‌ను సందర్శించి ప్యాకింగ్,మేకింగ్ వంటి అంశాల నిర్వహణ పరిశీలించి ఎగుమతులు దిగుమతులుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్ సుబ్బలక్ష్మి, వ్యవసాయాధికారి బోసుబాబు, మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, ఉద్యాన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన విన్నమాల రోడ్డులో వర్షపునీరు తొలగింపు



**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** గత మూడు రోజులుగా దిత్వ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని విన్నమాల రోడ్డు చిక్కు కుంది. దీనితో అక్కడ నివాసం ఉంటున్న 40 కుటుంబాల వారు జల దిగ్బంధంలో చిక్కుకున్నారు. సమాచారం తెలుసుకున్న నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా వైస్ చైర్మన్ షేక్ రఫీలు మున్సిపల్ సిబ్బందితో కలిసి బుధవారం ఉదయం విన్నమాల రోడ్డు ప్రాంతానికి చేరుకుని యుద్ధప్రాతిపదికన వర్షపు నీటిని తొలగించారు. అనంతరం 40 కుటుంబాల వారికి ఆహార పొట్లాలను అందజేశారు. అలాగే 40 కుటుంబాల వారికి అన్నా క్యాంటీన్లో రెండు రోజులు ఉచిత భోజనం వసతి ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సమస్యను తమకు తెలియజేయాలని సూచించారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan